# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*




Bulk Rate

Address Correction Requested

OCTOBER 1997

# ABSON
# IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
**Tel: (908) 205-1515; Fax: (908) 205-1516**

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

***On Other Days By Appointment Only***




1096/997

**From the President ...** October 1997

Dear Members/Guests:

I am pleased to inform you that the TFAS special issue "How to survive in the year 2001" will be released at our Deepavali fuction on October 25. This issue groups articles into three areas:

Changing Trends in the Millennium (Group 1)
Managing Personal Finances (Group 2)
Trends in the High-Tech World (Group 3)

Group 1 articles are contributed by Prof. V.V. Ramanadham, Dr. Rama K. Jonnada, Dr. Gavarasana Satyanarayana, Dr. K.V. Rao and Sri Ram Kolluri. These articles contrast the past with future and the authors, who have many many years of professional experience, provide wise advise to young adults.

Group 2 articles are contributed by Sri Sekhar Vemparala (two articles) and Sri Vijay Gavini (five articles). Needless to say, key to survival depends on how well you manage your personal finances. These two experienced professionals provide you, the reader, with valuable information on this subject.

Group 3 articles are contributed by Dr. D. Sreenivasa Rao, Sri Soumitro Chatterjee and Sri Anil Bhatia. These articles are targeted towards computer professionals, and the authors provide insights into this rapidly evolving field.

I personally thank all the authors who made contributions to the special issue. I also wish to express my sincere appreciation to Siva Jonnada for compiling and editing the issue.

I urge business people and professionals in various fields to get involved and send articles for future publications under the banner "How to survive in the year 2001". We plan to follow this issue with others at periodic intervals.

Madan Mohan Malavyaji of Benaras Hindu University said "Where there is no Vision, People Perish". We owe it to our younger generation to share with them our lifetime experiences as professionals and business people in this highly competitive country called United States of America.

Rama K. Jonnada
President - TFAS

## బాపు

బోసినవ్వుల తోడ వెలిగేవు బాపు...
జాతి గుండెలలోన నిలిచేవు నీవు...
పోరుబందరు యేమొ పుట్టినిల్లది కాగ
దేశమంతయు ఆయె ఒక్క గేహము నీకు
చేరదీసితివీవు దేశవాసులనెల్ల
ఒక్కబాటను నడిపి పారతంత్ర్యము బాప
విశ్వమంతయు పట్ట వెల్ల గొడుగును నీకు
నాటి కృష్ణునివోలె కర్మమార్గము నడిచి
బోధిసత్వుని భాతి శాంతి మార్గము చూపి
ఏసుక్రీస్తుని రీతి ప్రేమనంతట పంచి
గాంధితాతగ నీవు నిలిచేవు బాపు...
దేశనేతగ మమ్ము నడిపేవు నీవు...
తెల్లదొరలకు నాడు గుండె పరుగులు తీయ
పల్లెసీమల నుండి పౌరవాసుల వరకు
స్వేచ్ఛకై మదిరేపి దేశభక్తిని నింపి
సత్య భాషణ చేసి యేహ్యాభావము లేక
ఉప్పు కల్లులతోనె విప్పి కన్నులు వేగ
ఆగ్రహమ్మేది లేక నిబ్బరమ్మును జూపి
మ్లేచ్ఛజాతిని నీవు పారద్రోలితివయ్య
జాతి మతములగూర్చిభేదభావములేక
అన్నదమ్ముల మధ్య ఐకమత్యము కూర్చి
వర్గ భేదములేక వర్ణమెంచక నెపుడు
అంటుతనమును బాపి కంటకమ్ములనేరి...
భారతీయులకెల్ల మార్గదర్శివికాగ
పూజ్యభావముతోడ తలిచేము బాపు
జాతిపితగా నిన్ను నిలిపేము మేము...
పాపపుణ్యములేవి పరిగణింపని మనిషి
కులమతమ్ముల పేర కర్కశత్వము జూపి
గుండునొక్కటివేసి కాల్చివేయగ నిన్ను
వ్రాలిపోయితివయ్య రామనామముతోడ
జాలువారెను నీరు తల్లికన్నులనుండి
కొలుపోతిమి మేము జాతిరత్నమునొకటి
గోలుగోలున యేడ్వ భూదేవి తాను
కాలమేమొ సాగె వెనుదిరగకుండ

--సుప్రభ

Morristwon, NJ



**Board of Trustees**
**1996 & 1997**

President
Dr. Rama K. Jonnada
77 Hillcrest Ave.
Morristown, NJ 07960
Ph. (201) 267-1764
FAX (201) 455-0874

Secretary
Mr. Raghav Ponnaluri
450 West End Ave. #48
No. Plainfield, NJ 07060
Ph. (908) 668-1362

Treasurer
Mr. Seshu Tatikola
Ph. (908) 238-1681
FAX (908) 613-8842

**Committees**

Social Programs
Dr. D. Srinivasa Rao
Ph. (914) 838-0840
E-mail: dsr@vnet.ibm.com

Telugu Jyothi Publishing
Mr. Diwakar Peri
Ph. (908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
Ph. (908) 463-0876
FAX (908) 463-1221
E-mail: Kidambi1
@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Rd.
Parsippany, NJ 07054
Ph. (201) 334-4586
FAX (201) 334-9086
E-mail: murtypbhavaraju
@worldnet.att.net

ముఖ చిత్రం:
'దీపావళి'
తురగా చలం

# తెలుగు జ్యోతి

సంపుటి: 14 అక్టోబర్1997 సంచిక: 10

## మామాట

విజయదశమి అయిపోయినా దీపావళి కన్నా ఈ అక్టోబరు తెలుగుజ్యోతి సంచిక మీకు అందుతుందని ఆశ. జొన్నాడ రామకృష్ణగారు 'From the President...' లో చెప్పిన 'How to survive in the year 2001' రచనలు ఈ తెలుగు జ్యోతిలోనే ప్రచురిద్దామని మొదట అనుకున్నా, ఇంతకంటే వేరే పుస్తక రూపంలో ప్రచురించడం బాగుంటుందని నిశ్చయించాం.

మన పిల్లలు...ఉష, పద్మ, రజిత అక్టోబరు 25న దీపావళి కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరపడానికి చాల శ్రమ పడుతున్నారు. తె.క.స. సభ్యుల తరఫున వీళ్ళకి Thanks (ధన్యవాదాలంటే మరీ formal గా ఉంటుంది!)

ఈ జ్యోతిలో ప్రతి నెల వచ్చే రచనలతో పాటు కొన్ని ప్రత్యేక రచనలున్నాయి: మాతృవేదన (భారత స్వాతంత్ర దినోత్సవం), అమ్మవారి పూజే... (దీపావళి), బాపు (గాంధి పుట్టినరోజు... అక్టోబరు 2). మరీ అన్నీ తెలుగు వ్యాసాలు కాకుండా రెండు కథలున్నాయి, వాటిలో ఆసక్తి ఉన్నవారికి. అక్కడక్కడ పద్యాలు, గేయాలు సరే సరి.

నేను ఇదివరకు వ్రాసినట్టు తెలుగు జ్యోతిలో తెలుగు సారస్వతం మాత్రమే కాకుండా అమెరికాలో మన జీవితాలు, సమస్యల గురించి రచనలు కూడా వుండాలి. ఇవి ఆంగ్ల భాషలో ఉండవచ్చని నా ఉద్దేశ్యం. మీకందరికి దీపావళి శుభాకాంక్షలతో...

–మూర్తి భావరాజు



**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #48, No. Plainfield, NJ 07060**
తెలుగు కళా సమితి

## విషయసూచిక

From the President........................ 3
బాపు............ సుప్రభ........................ 3
మామాట.......... 4
The Shapes of Telugu ..... V.Vemuri.................. 5
ఆశీస్సు ....... చెరుకూరి శోభ.................................. 7
మెఱపులు ...... వేమూరి వేంకటరామనాథం...................... 9
అమెరికాలో తెలుగు ............ గవరసాన సత్యనారాయణ..... 12
అమ్మవారి పూజే అమావాస్య ....... రాధిక శాస్త్రి.................... 14
హైదరాబాదు లేఖ......... ముదిగొండ శివప్రసాద్................. 15
సూర్యాష్టకం .......... కె.వి.ఆర్. మూర్తి .............................. 15
ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు ..... కల్లూరి శ్యామల .... 17
నిజమైన ఆస్థి ...... జి. సంధ్యా ప్రసాద్ ............................ 18
మాతృ వేదన.......... ప్రభాకర్ విస్సావజ్జల .......................... 19
ఏటి దరిమాను .......... బి. రామచంద్ర రాజు ........................ 20
అష్టమంలో అంతరార్థం ....... జననీ కృష్ణ ........................... 23
Eagle ...........SagaRika Koka ................................ 23
20 Questions of the Month ....SagaRika Koka ......... 25
Food for Thought ....... Murty Bhavaraju ............. 25
బళ్ళూ – ఒడలు – వాటి జన్యులు ...... ఎం.ఎస్. ప్రకాశ రావు.... 26
అతిమంచి ప్రమాదం ........ మూర్తి భావరాజు......................... 29
Flying high......... Vasavi Mamillapalli .................. 31
TFAS Constitution and By-Laws ........................ 33
Matrimonials ........................................................ 37
The Festivals of Lights ........ Bulusu Lakshman ...... 37

********************************************

### Editorial Committee

We are in the process of reorganizing this committee.

********************************************

### Advertisement Donations

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.

********************************************

The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.

********************************************

We acknowledge with thanks Mr. Thotakura Raghu, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

********************************************

# 2. The Shapes of Telugu

V. Vemuri

Telugu uses Telugu script, a script distinctly different from Devanagari script in which Hindi and Sanskrit are written. Telugu script is also distinctly different from Tamil and Malayalam scripts. It does have some resemblance to Kannada script.

Telugu script is syllabic in the sense that vowels are represented differently in different contexts; the syllabic context and the intra-syllabic context. Vowels have one form when they appear in a stand-alone form and an entirely different form when they appear in conjunction with consonants. In conjunct forms, the consonant symbol dominates; the intra-syllabic form of the vowel appears either as a "subscript," "superscript," or an "appendage to the right" of the consonant.

Telugu script is written right to left. The characters are listed below in traditional order accompanied by roman characters used to transliterate them in this book. This transliteration system is not standardized.

## I. Vowels

| Syllabic form | Pronunciation | Intra-syllabic forms |
|---|---|---|
| అ | a | |
| ఆ | $\underline{a}$ | ా |
| ఇ | i | ి |
| ఈ | $\underline{i}$ | ీ |
| ఉ | u | ు |
| ఊ | $\underline{u}$ | ూ |
| ఋ | ρ | ృ |
| ౠ | $\underline{ρ}$ | ౄ |
| ఎ | e | ె |
| ఏ | $\underline{e}$ | ే |
| ఐ | ai | ై |
| ఒ | o | ొ |
| ఓ | $\underline{o}$ | ో |
| ఔ | au | ౌ |
| అం | am | ం |
| అః | aha | ః |

When written left to right, the first column appears as below.

అ ఆ ఇ ఈ ఉ ఊ (ఋ ౠ) ఎ ఏ (ఐ) ఒ ఓ (ఔ) అం (అః)

Notice that the vowels ఋ, ౠ, ఐ, ఔ and అః are placed within bold-faced boxes in the table above and within parentheses in the list beneath the table. Of these ఋ, ౠ are rarely used, except in Sanskrit loan words; they are often replaced by రు, రూ, except by purists.

It is my desire to minimize the use of ఐ, and ఔ by replacing them, wherever possible, by అయి and అవు. We believe that the consequences of this decision are not catastrophic.

A word about అః. This vowel rarely occurs in its own right, except as a conjunct. In a small number of Sanskrit loan words the sound produced by అః becomes necessary. The beginner can ignore this.

Dropping the vowels ఋ ౠ and అః from the Telugu alphabet should not cause undue hardship to the beginner. A similar comment can be made about ఐ and ఔ. Nevertheless, the intra-syllabic forms of the vowels ఋ, ఐ and ఔ remain popular.

## II Consonants

Traditionally consonants are presented in an array comprised of five rows and five columns, followed my a miscellaneous assortment of additional consonants and semi-vowels. There is a well researched phonetic reason behind this arrangement.

As consonants cannot be pronounced in their stand-alone state, it is customary to list the consonants in their conjunct form with the vowel అ as shown below. The symbols shown below are the primary symbols for consonants. All the other consonant-vowel combinations are listed in the next subsection.

| | Voiceless Unaspirated plosives | Voiceless aspirated plosives | Voiced unaspirated plosives | Voiced aspirated plosives | Nasals |
|---|---|---|---|---|---|
| *Velars* | క | ఖ | గ | ఘ | (ఙ) |
| *Pre-palatals* | చ (ౘ) | ఛ | జ (ౙ) | ఝ | ఞ |
| *Retroflexes* | ట | ఠ | డ | ఢ | ణ |
| *Dentals* | త | థ | ద | ధ | న |
| *Labials* | ప | ఫ | బ | భ | మ |

Semi-vowels: య ర (ఱ) ల వ

Sibilants: శ ష స

Glottal: హ

The two consonants in the second row that respectively follow చ and జ (and shown within parentheses), are the dental equivalents of the palatals చ and జ. These are placed in parentheses to indicate the author's desire to eliminate them at this time, mostly because one rarely see their usage in popular writings, although almost all the dictionaries use them. When written, they carry a marker over their heads. These markers are more like diacritical marks to indicate pronunciation. Indeed for that purpose, there is some merit in resurrecting their usage.

The consonants ఙ and ఞ never occur in isolation. Whenever the letter ఙ occurs in such archaic spellings like వాఙ్మయము, it is replaced by the new spelling వాంగ్మయము. The consonant ఞ, occurs only in conjunction with జ as జ్ఞ but never with any other consonant - at least in Telugu. Although some arguments can be made to drop its usage altogether, current conventions are followed and this symbol is retained for the present.

Finally, ఱ is dropped, just as Brown's dictionary did and many others are doing.

**III. Pure Consonant Forms**

Telugu, being a vowel-ending language, there is rarely a need to pronounce words that end in a pure consonant. However, due to the influence of other languages, especially English and to some extent Sanskrit, now-a-days there is a frequent need to write words that end in a consonant. Writing consonants in their form is illustrated below.

క్, k; గ్, g; చ్, c; జ్, j; etc.

These same consonants, when combined with the vowel అ look like,

క, ka; గ, ga; చ, ca; జ, ja; etc.

**IV. Vocabulary Session**

1. The following two-syllabic words are some of the simplest. They are of V-CV form, that is, a vowel followed by a consonant-vowel combination. Read them loud.

| | | |
|---|---|---|
| అల | a-la | a wave |
| అర | a-ra | one-half, a pigeon-hole |
| ఆట | a-τa | a game |
| ఈగ | e-ga | a house-fly |
| ఈల | e-la | a whistle |

2. The following two-syllabic words are formed with a CV-CV format. Read them loud.

| | | |
|---|---|---|
| కల | ka-la | a dream |
| తల | ta-la | a head |
| వల | va-la | a fish-net |
| జడ | ja-δa | braided hair |
| జత | ja-ta | pair |

| | | |
|---|---|---|
| లయ | la-ya | rhythm |

3. The following three-syllabic words are formed with a CV-CV-CV formation. Read them loud.

| | | |
|---|---|---|
| అలక | a-la-ka | pouting |
| పలక | pa-la-ka | slate |
| కలప | ka-la-pa | lumber |

4. In the following, the first four two-syllabic words are formed with a CV-CVo formation, and the last two are of CV-CCVo format. Here the CVo in the last (here, second) syllable is very typical of colloquial Telugu. Read them loud.

| | | |
|---|---|---|
| ఏలం | e-lam | auction |
| కలం | ka-lam | pen |
| బలం | ba-lam | strength |
| తలం | ta-lam | plane, flat surface |
| తరం | ta-ram | a generation |

5. The following mono-syllabic words are of V format.

| | | |
|---|---|---|
| ఆ | a | that, those |
| ఈ | i | this, these |
| ఏ | e | what? |

## V. Exercise

1. Say the following words aloud and ask an associate to help correct the pronunciation

దండ, గంట, ఎండ

ఈగ, కథ, నవల

మగ, ఆడ

ఓమ్, ఆన్, ఇన్, కమ్,

2. Say the following simple sentences aloud and ask an associate to help correct the pronunciation.

ఈ కలం (This pen)

ఈ తరం (This generation)

ఈ గంట (This bell)

ఆ గంట (That bell)

ఆ గంటలు (Those bell)

## ఆశీస్సు

తను కన్న అకృత్యాలెన్నో
తను విన్న అధర్మాలెన్నో
తన గర్భంలోన జీర్ణించిన
బరువైన చరిత్రలు ఎన్నో
చదును చేసికొని
ఎదను హత్తుకొని
మహా సముద్రుడు
మహా సముద్రుడు
ఆకాశమనే అద్దం చూస్తూ
నీలి రంగు మేనంతా పూస్తూ
అరుణ రుచుల భాస్కరబింబంతో
లలాటమున తిలకం ధరియించి
తనకు తానుగా అలల ఘోషలో
జోకొట్టుకు అలసిన తరుణంలో
ఎదురుగ కొండల శిఖరంపై
జరుగుతున్న పెండిలి వైభోగం
చూచి, వధువు ప్రక్కనె కళ్ళార్పుచు
మాతృమూర్తి, తండ్రియు
మురిపంతో
రాలే అశృవులాకట్టుకొనుచు
పొంగే హృదయం ఊపులు చూస్తూ
మహా సముద్రుడు
మహా సముద్రుడు
తన పూర్వం ఒక నిముసంలో
గురుతు వచ్చి మున్నెపుడో తానూ
అనాదిగా యుగ యుగాల వెనుకను
ముద్దుల కూతురు లక్ష్మీదేవిని
వధువుగ చేసి మహా విష్ణువునకు
ఒసగిన సమయం గుర్తుకు రాగా
తల్లులందరకు, తండ్రులందరకు
ఇంతేగద, బిడ్డల ఎడబాటులు
అని అశృవులొలికించాడు
అవి తన మేనుక భేదంగా
మహా సముద్రుడు
మహా సముద్రుడు
ఆ వధువును ప్రేమగ తిలకిస్తూ
ఆది దంపతులు ఎపుడో ధరించిన
ఆ కల్యాణపు తిలకమ్మే
ఈ దంపతులూ ధరించినారని
తలంచి, హసించి, తరంగాలతో
ఆశీస్సులనర్పించే మదితో
చేత నక్షతలు లేవని వగచి
తృటి పొగ మంచుల మధ్యంలో
ఆణి ముత్తెములు చేతను బట్టి
తన గర్భంలో దాగినవెన్నో
నవరత్నాలను, గుప్పిట దాల్చి
అవి అక్షతలుగ మంత్రించి
నింగిని తాకే అలల కొనలతో
వధూవరులపై, జల జల రాల్చి
శుభము, శుభమ్మని ఆశీస్సిచ్చి
హోరని పాడుచు సమ్మోదంగా
అలలూ, గాలీ కలిసి మ్రోగగా
ప్రపంచమంతా ప్రతిధ్వనించగ
తిరిగి వధూవరులను దీవించె
దయామయుండగు మహా
సముద్రుడు
అనాది వేలుపు మహా సముద్రుడు.

–చెరుకూరి శోభ
Turlakh, CA

లిఫ్ట్ బాయ్‌కి, ఫ్లోర్ బాయ్‌కి, రూమ్ బాయ్‌కి, సర్వీస్ బాయ్‌కి యిచ్చే టిప్స్‌తో విసిగిపోయిన సుందరామన్, డోర్ మీద టాప్ వినబడగానే, 'అక్కడ పడేసి వెళ్లు'-అన్నాడు.

వెలుపల నుంచున్న బాయ్ 'టెలిగ్రామ్, సార్' - అన్నాడు.

'డోర్ అడుగునుంచి లోపలికి తో సెయ్' - అన్నాడు సుందరామన్.

'వీలవదు, సార్. ట్రేలో వుంది టెలిగ్రామ్.'

—వి రామానుజమ్
కాకివాడ-3

చిటికీ మాటికీ ఎందుకయ్యా ప్లీడరు గారి దగ్గిరకెళ్తావ్? నువ్వు చెప్పిన దంతా విని, ఆయనేదో పెద్ద పుస్తకం తిరగేసి, సలహా చెప్పి, ఫీజు పుచ్చుకుంటాడు' - అని కసిరాడు వెంకట్రామయ్య నాగభూషణాన్ని.

'లావాదేవీలు ఏర్పడకూడదు. ఏర్పడిన మీదట ప్లీడరుగారి దర్శనం చేసుకోవలసిందే కదా! పుస్తకం తిరగేసి చెబుతాడంటావ్ - నిజమే! ఏ పేజీ చూడాలో ఆయనకు తెలుసు, మనకి తెలీదు' - అని సమాధానమిచ్చాడు నాగభూషణం.

—కె సుబ్రహ్మణ్యం
నందిగామ

# Arya International Communications Corporation

ARYA COM™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**

**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS**
and mail to the address below:

## *ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.*

261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*

# మెఱుపులు : ఎటువంటి ప్రభుత్వం ?

—వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ.

క్రిందటి వ్యాసంలో ప్రభుత్వం కుదింపును గూర్చి చర్చించాము. సాధారణంగా అది యీరోజులలో శ్రేయస్కరమని, సకారణంగానో అకారణంగానో మూడు నాలుగు దశాబ్దాలుగా విస్తృతిచెందిన ప్రభుత్వాన్ని కుదించవలసిన మంచి హేతువులు ఉన్నాయని, క్రిందిటి వ్యాసంలో నివేదించాను. అయితే, కుదించవలసిన ప్రభుత్వం ఎలా ఉండాలి, అన్నది ముఖ్యమయిన తరువాతి ప్రశ్న.

ప్రభుత్వం, పరిమాణం ఎలా ఉన్నా, రెండు లక్షణాలు కల్గిఉండాలి. ఒకటి: తన కార్య నిర్వహణలో నైపుణ్యం కల్గిఉండాలి. రెండు: తన పరిమాణంలో మార్పులు ఏవి వచ్చినా, "సాంఘిక శ్రేయస్సు" అన్న విస్పష్టమైన ధ్యేయం బ్రహ్మార్పణం కాకూడదు.

ప్రభుత్వంలో సంస్కరణలు ప్రవేశపెట్టి, అంతిమ ఫలితంగా దాని పరిమాణం, కార్యపరిధి తగ్గించవలెనన్న ఉద్దేశ్యం మంచిదే కాని, ఒక అవిస్మరణీయమైన అనుబంధసూత్రం ఉన్నది. ప్రభుత్వం–ఈ మార్పులు జరిగినా–నైపుణ్యం కల్గిఉండాలి. ఆంగ్లంలో ఎఫిసెన్సీ (efficiency ) అన్న పదం మనం ఎఱిగియే ఉన్నాం. ఆ గుణం ప్రభుత్వం రక్తనాళాలలో జీర్ణించుకుపోవాలి. అమెరికా, న్యూజిలాండు, ఇంగ్లండు వంటి దేశాలలో ఇది అతి సులభంగా తటస్థిస్తుంది. ఇండియా, ఘానా, బంగ్లాదేశ్‌వంటి దేశాలలో ఇది అంత సులభంగా చిక్కదు. కుదింపుపాటు ఆచరణలో పెట్టే ప్రభుత్వాలు నైపుణ్యలక్షణం కలిగి ఉండాలి అన్న అనుబంధ–ఆవశ్యకతను మఱచిపోరాదు. ఈ గుణం తన స్వంతం చేసికొనటం కుదింపును సాధించినంత తేలికకాదు. ఇది లభ్యం కానంతకాలం కుదింపుయొక్క సత్ఫలితాలు స్వల్పంగాను, సకలజనుల ఆదరణకు నోచుకొనవిగాను, ఉంటాయి.

నైపుణ్యం అన్న లక్షణానికి కొంత వ్యాఖ్యానం చేతాం. దేశంయొక్క ఆర్థిక జీవితంలో ప్రభుత్వం పాలు, ధాటి తగ్గించటంలో ఒక ముఖ్య సాధనం నియంత్రణ ( control ) విరమణ, లేక నియంత్రణ హ్రస్వీకరణ. ఆవిధంగా విపణి ( మార్కెట్ ) యొక్క ఆధిక్యం హెచ్చుతుంది. ఆర్థిక వ్యవహారాలు – పెట్టుబడి, ధరలు, ఉద్యోగుల సంఖ్య, ఉత్పాదన సామర్థ్యం– అన్నీ స్వల్ప వ్యయం, అధికఫలం అన్న ప్రయోజనాలవైపు మొగ్గుతాయి. అయితే, ఈ వరుసలో కొన్ని కష్టాలు కల్గుతాయి. ధరలు పెట్టుబడిదారుల ఉత్సాహానికి దోహదమిచ్చేట్లు పెరుగుతాయి. విద్యుచ్ఛక్తి, రవాణావంటి మౌలిక–ఉత్పత్తులు బీద జనానికి అందుబాటులో ఉండకపోవచ్చును; సౌకర్యం భౌతికంగా దొరికినా, ధర మునుపటికన్న ఎక్కువగా ఉండవచ్చును, ఉంటుంది అనియే చెప్పవచ్చును. ఎందుకంటే, ప్రభుత్వంరంగంలో ఈ ఉత్పత్తులు జరిగినన్నాళ్ళు సకారణంగా గాని హేతువు లేకుండా కాని ధరలు చాల తగ్గుస్థాయిలో ఉండేవి. సంస్కరణానంతరం, ఉత్పాదనవ్యయం సంపూర్ణంగా రాబట్టుకునే ఉద్దేశ్యంతో మాత్రమే ధరలు నిర్ణయించినా, అవి కొందఱు పేద వినియోగదారులకు అందుబాటులో ఉండవు. ఈ విధంగా "అ–విపణి" ప్రజానీకానికి ఈ విపణి సంస్కరణకు బాధాకరమవుతుంది. దీని రాజకీయ దుష్ప్రయోజనాలటుంచి, కేవలం సాంఘిక దృష్ట్యా పరిశీలించినా ఈ పరిణామం మంచిది కాదు. ఇలాంటి దుస్థితి కలుగకుండా ప్రభుత్వం – సంస్కరించబడిన ప్రభుత్వం, కుదించబడిన ప్రభుత్వం, తన సరాసరి జోక్యం విరమించుకొన్న ప్రభుత్వం – సమంజసమైన నియంత్రణలు ప్రవేశపెట్టాలి. చూశారా, నియంత్రణను తగ్గించటంనుంచి తిరిగి నియంత్రణలు కనిపెట్టవలసిన దశకు వస్తున్నాము. అయితే, కుదించబడిన నియంత్రణలకు, క్రొత్తగా ప్రవేశపెట్టవలసిన నియంత్రణలకు గంభీరమైన వ్యత్యాసం ఉంది. మొదటిది మొనాపలీ (గుత్తదారీ) విధానానికి ప్రతిబింబం; రెండవది అది తెగకొట్టే ప్రయత్నం. ఇది సావధానంగా అర్థం చేసికొనవలసిన వ్యత్యసం. అంతకుమించి, ఈ విధమైన వాంఛనీయ నియంత్రణను ప్రతిష్ఠించటంలో ఎంతో నైపుణ్యం ఉండాలి. యునైటెడ్ కింగ్‌డం ( యు.కె.) లో ప్రభుత్వరంగంనుండి ప్రైవేటురంగానికి అమ్మివేసిన పరిశ్రమలపైన యీ రెండవ రకమైన నియంత్రణను సృష్టించారు, సమర్థతతో నడుపుతున్నారు. అది ఎంత కష్టసాధ్యమో, ప్రభుత్వానికి ఎంత నైపుణ్యం కావాలో తెలిసికొనదలచిన వారు నా యిటీవలి "privatization and After " అన్న పుస్తకం చూడవచ్చును. (నా రచనలకీవ్యాసం కమ్మర్షియల్ అనుకోకండి, దయయుంచి.)

యూరప్‌లోని వెనుకటి కమ్యూనిస్టు దేశాలను తిలకిస్తే యీ అంశం ఇంకా స్ఫుటంగా అవగతమవుతుంది. అయిదారేండ్ల వఱకు వారి సంస్థలన్నీ ప్రభుత్వమొనాపలీవే. అవి క్రమంగా వ్యక్తిగతరంగంలోకి జరుపుతున్న కొలది, ప్రైవేటురంగంలో వాటి వ్యవహారాలను సరిదిద్దవలసిన చట్టాలకు ఆవశ్యకత ఏర్పడింది. ఇవి తిరిగి ప్రభుత్వంయొక్క ఆధిక్యం ఉద్ఘాటించేవిగా కాక, విపణి (మార్కెటు) ప్రభావంలో పెట్టుబడిదారులు జరిపే కార్యక్రమాలను కొనుగోలుదారునికి హితంగాను, సంఘశ్రేయస్సుకు అనుగుణంగాను ఉండేవిధంగా ఉండాలి. ఇవి హఠాత్తుగా సృష్టిచేయటం సులభమైన పనికాదు, అందులో కమ్యూనిస్టు వాతావరణంలో దశాబ్దాలుగా పెరిగినవారికి. ఈ పనిలో ప్రభుత్వం నైపుణ్యం సంపాదించుకోవలసి ఉంది. తొలుదొల్తగా విదేశీయుల సాయం తీసికొన్నా, క్రమంగా ప్రభుత్వం క్రొత్త పద్ధతులమీద నియంత్రణ చేయటం అలవఱచుకోవాలి. అనగా, ప్రభుత్వం కుదింపబడటమే కాక, ప్రభుత్వం నూతన నైపుణ్యాలను పుణికి పుచ్చుకోవాలి.

ప్రభుత్వం ఎటువంటిదిగా ఉండవలెనన్న ప్రశ్నను మఱొక కోణం నుంచి సమీపించుదాం. అభివృద్ధిచెందుతున్న దేశాలు తమ నూతన ఆర్థికవిధానాల విజయంకోసం, తమ ప్రైవెటీకరణం కొనసాగటం కోసం, విదేశాలనుంచి పెట్టుబడి ధనాలు అర్థిస్తున్నారు. ఆ పెట్టుబడులు–ఇండియాలో ఎన్‌రాన్ వంటివి–దేశశ్రేయస్సు కోసం కొన్ని కొన్ని అదుపుల క్రిందకు తీసుకురావాలి. లేకపోతే, దేశీయుల పరిశ్రమలు అత్యధికంగా పరదేశీయుల చేతిలో ఉండటం జరుగుతుంది. కొనుగోలుదారుల శ్రేయస్సుకన్న పెట్టుబడిదారుల లాభంకోసం–ఆ సంస్థలు చేసే ప్రయత్నాలు విశాలదృష్టిలో హితమైనవి కావు. విదేశీయులు టెక్నాలజీని దేశంలో అభివృద్ధి చేయకుండా ప్రతి పరికరం, అంతకుమించి ప్రతి నూతన పరిశోధన, బైటనుండి తెచ్చుకుంటే, దేశంలో యాంత్రికాభివృద్ధి ఉండదుగదా. ఇది జరుగనట్లు చట్టాలు, అదుపులు ఉండాలి. ఇవి పెట్టుబడిదారులను బెదరించి యింటికి పంపేవిగా ఉండరాదు. ఇలా తీగెమీద నడకవంటి విధానాలను అల్లటం, అవి చట్టబద్ధం చేయటం ప్రభుత్వానికి కావలసిన నైపుణ్యానికి ఉదాహరణలు. అలాంటి నైపుణ్యం, దార్ఢ్యం కలిగినటువంటిదిగా ఉండాలి ప్రభుత్వం.

నైపుణ్యం ఒక ముఖ్య–ఆవశ్యకత అయితే, సాంఘిక విధానాలలో

జాగ్రతవహించగల్గటం మఱొకటి. ప్రభుత్వకార్యక్రమాల కుదింపుతో, వెనుకటి ప్రభుత్వసంస్థల ప్రైవెటీకరణంతో నిరుద్యోగసమస్య ప్రబలమవుతుంది. ఉత్పాదన వ్యవస్థలో గరిష్ఠ–ఆర్థికత కోసం సంస్థాధికారులు తమ కార్మికసంఖ్యను వీలయినంత వఱకు తగ్గిస్తారు. వారినని లాభంలేదు; కాని ఈ కారణంగా పెరిగే నిరుద్యోగుల సంఖ్యను ప్రభుత్వం గమనించకుండా ఉండలేదు. వారు క్రమంగా బలిష్ఠమైన రాజకీయశక్తిగా ప్రబలటం అటుంచి, కేవలం మానవికతాదృష్టిలో వారికి తగిన జీవనోపాధులు కల్పించవలసి ఉంటుంది. ఈ కల్పన ప్రభుత్వం బుజాలమీద పడుతుంది. అనేక విధములైన పునరుద్యోగ విధానాలను కనిపెట్టి ఆచరణలో పెట్టవలసి ఉంటుంది. సంస్కరణలు అవలంబించే ప్రతి ప్రభుత్వము ఈ ఇరకాటంలో పడటం మనం గమనిస్తూనే ఉన్నాము. ప్రైవెటీకరణం ద్వారా ప్రభుత్వంలో కుదింపు కలుగుతున్న ఆర్జెంటీనాను ఉదాహరణగా తీసుకుందాం. దేశంలో ఆర్థికాభివృద్ధి కలుగుతున్న మాట నిజమే, కాని నిరుద్యోగుల సంఖ్య కూడ దారుణంగా పెరుగుతున్నది.

తూర్పు యూరప్–పోలండు మొదలగు దేశాలలో – ఇలాగే తీవ్రమైన ఉద్యోగరాహిత్యంతో ప్రజలు బాధ పడుతున్నారు. రష్యాసంగతి చెప్పనక్కరలేదు; నేరం కూడ హద్దులు మీరి ఎదుగుతున్నది. ఫ్రాన్సు–బాగా అభివృద్ధి చెందియున్న యూరోపియన్ దేశం–సరిగా మొన్న 1997మే చివరలో జరిగిన ఎన్నికలలో సోషలిస్టులు సులభంగా గెలిచారు–కారణం, సుమారు 13 శాతం నిరుద్యోగిత ఉన్న దేశంలో 350,000 ఉద్యోగాలు ప్రభుత్వరంగంలో కలుగచేస్తామని, యిక ప్రైవటైజేషనులు ఆపివేస్తామని, వారు నిర్ణయించారు. ప్రభుత్వము కుదింపుకు హద్దులు ఉన్నవని నిరూపించటానికి ఈ ఫ్రాన్సు–వెనుకబడిఉన్న దేశం కాదు–చాలు.

అనేకవిధాల ప్రబలసమస్యగా పరిణమిస్తున్న నిరుద్యోగ సమస్యను అంకుశం క్రిందకు తేవటంలో తిరిగి ప్రభుత్వానికి ప్రధానమైన పాలు ఉన్నది. ఇది మనం మఱువరాదు.

అంతేకాదు, సాంఘికవ్యయాలు ఎక్కువ చేయవలసిన అవసరం కూడ ఉంటుంది. ఉదాహరణకు, రోడ్లమీద, ఆరోగ్యం, విద్య మొదలయిన వసతులమీద బడ్జెటులో ఎక్కువగా కేటాయింపులు చేయవలసి ఉంటుంది. ఒకప్రక్క ప్రభుత్వం కుదించి, ప్రభుత్వము వ్యయాలు తగ్గించి, ప్రభుత్వ బడ్జెటులో లోటు లేకుండా చూడవలెనన్న ఆతురత; మఱొక ప్రక్క సమానాంతరంగా సంభవిస్తున్న అనర్థాలను కొంతగానైనా అరికట్టటానికి తిరిగి ప్రభుత్వం ఖర్చులు చేయవలసిన ఆవశ్యకత; ఇవి నిర్వహించటానికి సహజంగా తిరిగి ప్రభుత్వ–ఉద్యోగుల సిబ్బంది! అభివృద్ధి చెందిన కొన్ని దేశాలలో ఇది ఎంతవఱకు సబబో, ఇండియాలోని విద్యాసంస్థలను చూచాయగానైనా తిలకిస్తే మనకు అర్థం అవుతుంది. చిన్న పిల్లలు ఈనాడు ఎక్కువగా ఇంగ్లీషు మీడియం యల్.కె.జి., కె.జి., స్కూళ్ళకు మూగుతున్నారు. ఇవి ప్రైవేటు బడులు. వాటిలో చెల్లించవలసిన జీతం ఎంతో అధికంగా ఉంటున్నది. పైగా డొనేషన్లు ఏదోవిధంగా ఇస్తేకాని పసిపిల్లలకు సీటు రాదు. ఇలాంటి ప్రైవెటీకరణం వల్ల దేశానికి ప్రయోజనం కన్న అనేక విధాల – ముఖ్యంగా కలిమి–లేమి తరగతుల వ్యత్యాసాలను పెంపొందించటంలో – అనర్థాలు ఒనగూరుతాయి. కాని – ఇది పెద్దకాని–ఈ కారణాలవల్ల ప్రభుత్వ పాఠశాలలకే ప్రధానస్థానం కలగాలంటే, అవి ఎంతగానో మార్పుచెందాలి. ఈ సమస్యను లోతుగా పరిశీలించటం ఈ వ్యాసానికి ముఖ్యంకాదు; ఒకటే గమనించవలసిన నీతి ఉంది; ప్రభుత్వానికి సాంఘిక సౌకర్యాలను విపులీకరించటంలో ఎంతో స్థానం ఉన్నది, అని.

మఱొక గంభీరాంశం గమనించుదాం. ప్రభుత్వపు కుదింపులతో సమగ్రంగా అభివృద్ధి శాతం పెరిగినా, దేశీయులలో ఆస్తి, ఆదాయవిభజనలలో తారతమ్యాలు పెరుగుతూ ఉంటాయి. ఇవి చాల దేశాలలో జరుగుతున్న దురదృష్ట సంఘటనయే. బీదవారు మఱింత బీదవారవుతున్నారు. ఇది అరిగట్టటం ప్రభుత్వంయొక్క ముఖ్య విధి. 1997మే చివరిలో ఆర్జెంటీనాకు వెళ్ళిన ఐ.యం.యఫ్. అధినేత (మైకెల్ కాండెస్సస్) ఈ అంశం నొక్కి వక్కాణించాడు. ఇది మిగత ఎన్నో దేశాలకు కూడ వర్తిస్తుంది, ఇండియాతో సహా.

ప్రభుత్వపు కుదింపులో, క్రొత్తగా ప్రవేశపెట్టే సంస్కరణలలో, మఱొక ఆర్థిక దౌర్భాగ్యం వాటిల్లుతుంది; చాలదేశాలలో ఇది గోచరమవుతున్నది. ఎన్నో ప్రైవేటు వ్యాపార సంస్థాలు దివాళా తీస్తున్నాయి. ముఖ్యంగా చిన్న పరిశ్రమల సందర్భంలో ఇది అతి బాధాకరమైన పరిణామం. కొన్ని సందర్భాలలో కొన్ని కొన్ని బ్యాంకులు మూసివేయవలసిన అవసరంకూడ చెలరేగుతుంది. ఇలాంటి విస్తృత విపత్తులలో ప్రభుత్వం తిరిగి జోక్యం కలుగచేసికొనక తప్పదు. కుదింపులోని అర్థ శాస్త్ర సూత్రాలటుంచి ప్రజాక్షేమం కోసం, ప్రభుత్వం వలసిన నివారక విధానాలను రూపొందించి ఆచరణలో పెట్టవలసి ఉంటుంది. అయితే, ఒక్క జాగ్రత వహించాలి. విధానాల కల్పన, వాటికి వలసిన శిఖరనిర్వహణ ప్రభుత్వంయొక్క విధి కాని, వ్యాపార సామర్థ్యంతో వాటిని ఆచరణలో పెట్టటం సాధ్యమయినంత వఱకు ప్రైవేటురంగానికి వదలివేయాలి. ఈ విధంగా విధాన నిర్ణయంలో ప్రభుత్వానికి గల శక్తి, ఆచరణలో ప్రజలకు విపణికి గల సహజ సామర్థ్యం, కలిసి ఫలితాలు అతి–ఆమోదకరంగా వెలువడుతాయి. ఇలాంటి కలయికను ఏర్పరచటం అన్నంత తేలిక కాదు; ముఖ్యంగా ప్రభుత్వం తిరిగి "కుదింపు" కు వ్యతిరేకమైన పోకడలను అనుసరించే చిక్కు ఉన్నది. "ఎటువంటి ప్రభుత్వం" అన్న ప్రశ్నకు ఒక సమాధానం, ఇలాంటి చిక్కును సవ్యంగా సడలించగల్గి ఉండుట గల ప్రభుత్వము, అని.

ఈ చర్చను ముగించేముందు, అభివృద్ధిచెందవలసిన అనేక దేశాలలో ఒక విపరీతమైన సందిగ్ధతను గుర్తించుదాం.విపణిని కాలరాచి ప్రభుత్వనియంత్రణలో చాలకాలంగా ఉన్న దేశాలలో, ఈ తరుణంలో ప్రపంచపు ఆర్థిక పరిస్థితులమూలంగా ప్రభుత్వంపాలు తగ్గించి, విపణి పాలు ఎక్కువ చేయవలెనన్న ప్రయత్నాలు అనూహ్యమైన వేగంతో జరుగుతున్నాయి. కాని ఆర్థికవేత్తలు, సదుద్దేశ్యంగల సలహాదారులు మౌలికసూత్రంగా మనస్సులో ఉంచుకొన్న ఆర్థికలక్షణం ఒకటి–విపణిని గుఱించి–తలచినంత దృఢంగా వాస్తవిక నేపథ్యంలో గోచరించదు. విపణి కావలసినంత స్థాయిలో వృద్ధిచెంది ఉండదు. మనం ప్రశంసించే విపణి లక్షణాలు కొన్ని యివి; విపణిలో స్పష్టంగా "పోటీ" ఉంటుంది, ఒక రంగం నుంచి మఱొక రంగానికి పెట్టుబడి గాని నిర్వాహకులు గాని కార్మికులుగాని స్వేచ్ఛగా మారగలరు, యంత్రశక్తి, దిగుమతి సరుకులు, విదేశీ మారకము, అందఱకు సమానంగా లభ్యమవుతాయి, వ్యాపారసంస్థానిర్వాహకులు సమర్థత కలిగి తమ్ము తాము విదేశీయుల బారి నుండి తప్పించుకొనగలరు. అభివృద్ధి త్రోవలో ఉన్న ఎన్నిదేశాలలో ప్రభుత్వపు కుదింపు–సూత్రప్రకారం ఎంత ఆదరణీయమైనా–వాస్తవిక నేపథ్యంలో క్రొత్త సమస్యలను రేకెత్తిస్తుంది.

ఇది దారుణమైన సందిగ్ధత. ఎటువంటి ప్రభుత్వం కావాలి అంటే, ఇది తట్టుకోగలిగినదై ఉండాలి. అది తటస్థించనన్నినాళ్ళు, ప్రభుత్వపు కుదింపు, సంస్కరణలు గాలిలో పెట్టిన దీపంలాగా ఉంటాయి; గాలి దయమీద వెలుగు ఆధారపడిఉంటుంది.

విచిత్రమేమంటే, విపణికి పట్టంగట్ట చూచే ప్రభుత్వం చాల ఏళ్ళుగా విపణిని పెంచేందుకు దీర్ఘంగా జోక్యంగా కలిగించుకోవాలి. ఆవిధంగానే ప్రభుత్వంలో కలిగే కుదింపు సార్థకం అవుతుంది.......

# VENKAIAH DAMA MS. CLU. ChFC

## INSURANCE, PENSION & ESTATE PLANNING

143-02 45TH AVENUE (**HINDU TEMPLE BLOCK**) FLUSHING, NY 11355
Phone: (718) 762 7173 & 886 4077 Fax: (718) 359 7384

LOW COST LEVEL PREMIUM TERM
NO COST PERMANENT INSURANCE
SHORT PAY LIFE
SECOND TO DIE INSURANCES
DISABILITY INCOME
EDUCATIONAL PLANS

OVERHEAD EXP. PLANS
FIXED ANNUITIES
VARIABLE ANNUITIES
PENSION PLANS
IRA & KEOGH PLANS
PROFIT SHARING & 401 K PLANS



**500,000 Level Premium Term Insurance**

| | **10 yr. Level** | | **20 yr. Level** | |
|---|---|---|---|---|
| | **Male** | **Female** | **Male** | **Female** |
| 20 | 339 | 264 | 374 | 299 |
| 30 | 349 | 269 | 399 | 319 |
| 40 | 574 | 499 | 744 | 649 |
| 50 | 1064 | 839 | 1429 | 1164 |

**Low Premium Permanent Insurance**

**200,000 Insurance**

| | **Yrly. Prem.** | | **Yrs. Payable** | | **Cash Value** | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | **20 yrs.** | | **Age 65** | |
| | **Male-Female** | | **Male-Female** | | **Male-Female** | | **Male-Female** | |
| 20 | 1656 | 1410 | 13 | 12 | 40880 | 34460 | 277000 | 245700 |
| 30 | 2218 | 1870 | 12 | 12 | 58550 | 49290 | 180600 | 150690 |
| 40 | 3282 | 2684 | 10 | 11 | 71370 | 62800 | 101900 | 89750 |
| 50 | 4848 | 3798 | 10 | 11 | 96340 | 85270 | *96340 | *85270 |

*@ 70

Premiums and results are for those in good health & Non-smokers.

Northwestern Mutual Life®
The Quiet Company®

అభిప్రాయ సేకరణ

# అమెరికాలో తెలుగుభాషకు భవిష్యత్తు ఉందా?

దవరసాన సత్యనారాయణ

ఏ తెలుగువారి సభకు వెళ్లినా, ఏ తెలుగువారి ఇంట అడుగిడినా, పిల్లలు ఆంగ్లభాషలోనూ, పెద్దలు తెలుగులోనూ మాట్లాడుకోవటం జరుగుతోంది. వాన్యు యిట్, న్యూయార్కులో జరిగిన శతావధాన సభలో శతావధాని శ్రీమాడుగుల నాగఫణి శర్మగారు, తెలుగింటి పిల్లలు తెలుగులో మాట్లాడకుండా తల్లిదండ్రులతో ఇంగ్లీషు లోనే మాట్లాడుతున్నారని చెప్పి, ఈ పద్ధతి మారాలని, అమెరికాలోని తెలుగువారి పిల్లలు తెలుగులో మాట్లాడుటకు కృషి చెయ్యాలన్నారు.

## తెలుగు భాషకు అన్నీ ఉన్నాయి, కానీ

తెలుగుభాషకు ఉజ్వల చరిత్ర ఉంది. తెలుగు భాషలో ఉత్తమ సాహిత్యమూ ఉంది. తెలుగు భాషయే ఆయువు పట్టువుగా ఉన్న కర్ణాటక సంగీతమూ ఉంది. తూర్పుభాషలలో వినసొంపు గలది తెలుగు భాషయే అని చెప్పి, మన పిల్లలకు మాత్రం తెలుగు నేర్పలేకపోతున్నాం. ఎందువలన?

## అయ్యో! మాకు తెలుగూ, మా పిల్లలకు ఇంగ్లీషూ....

క్లిష్టమయిన శాస్త్రీయ సిద్ధాంతాలు, సాంకేతిక విషయాలు ఆనాటి ఆంధ్రాలో ఆంగ్లభాషలో చెపుతుంటే, తెలుగులో ఈవిషయాలు ఎందుకు చెప్పలేము అని ప్రశ్నించుకుని, ఆలోటును తీర్చాలని, తెలుగుభాషాపత్రికను ప్రారంభించాము. అప్పుడు పత్రికకు చందా ఇమ్మని మేము కోరినప్పుడు, కొందరు " అయ్యో, మాకు ఇంగ్లీషులో తేలికగా అర్థమయ్యే విషయాలు మీరు తెలుగులో వ్యాసాలుగా రాసి ప్రచురిస్తే, మేము ఎందుకు (డబ్బు) చందా ఇవ్వాలి " అని ఆనాడు అభ్యంతరం పెట్టారు. ఇప్పుడు అమెరికాలో స్థిర నివాసం ఏర్పరచుకున్న తెలుగువారు, "మా పిల్లలకు తెలుగు నేర్పలేకపోతున్నాం " అని వాపోతున్నారు. ఈ పిల్లలు అమెరికాలో పుట్టి, పెరుగుతున్నారు గదా! వారికి మనుగడకు ఆంగ్లభాష వస్తే సరిపోతుందా ? తెలుగు నేర్చుకుంటే పిల్లల ఆదాయం పెరుగుతుందా?

## మాకొద్దు ఈ తెలుగు

ఒక చేతిలో హలము, మరొక చేతితో కలమును చేపట్టిన ఒకానొక కవిగారు (పోతనామాత్యులు) ఉదరాన్ని పోషించుకుంటూ, తెలుగులో సాహిత్యాన్ని సృష్టించగలిగితే, ఈనాడు అమెరికాలో తెలుగువారు దక్షిణ హస్తంతో కలనయంత్రాన్ని తిప్పుతూ, వామహస్తంతో డాలర్లను జేబులో వేసుకుంటుంటే, పిల్లలకు తెలుగు నేర్ప రలరా? " మాకొద్దు ఈ తెలుగు " అని పిల్లలు మారాము చేస్తున్నారా? పిల్లలకు తెలుగు నేర్పాలంటే పుస్తకాలు, విడియోచిత్రాలు, కలనయంత్ర పాఠాలు అవసరమంటారా? ఇంతెందుకూ? తెలుగుభాష ఏమైపోతే మాకేమిటి? మా పిల్లలకు తెలుగు రాకపోయినా చక్కగా అమెరికాలో పెరిగి పెద్దవారు అవుతున్నారు, పెళ్లిళ్లు చేసుకుంటున్నారు, ఇక వారికి తెలుగు నేర్చుకోవలసిన అవసరం ఏమిటి, అని అనుకుంటున్నారా?

## అభిప్రాయ సేకరణ (Opinion Survey)

ఇవన్నీ ప్రశ్నలు, సమాధానాలు ఎవరికి తెలుసు? సర్వే ఎందుకంటే, నేనే చెప్పగలను సమాధానాలు ఈప్రశ్నలన్నిటికి అనేవారున్నారు. ఏపిల్ పళ్లను తిన్నవారు, ఏపిల్ పళ్లు కిందకి పడటం చూసినవారు ఎంతో మంది ఉన్నా, "ఎందుకు పడుతున్నాయి" అని ప్రశ్నించిన న్యూటన్ మహాశయుడు ఒక్కడే భూమ్యాకర్షణ శక్తి గురించి సిద్ధాంతం చేసాడట! తెలుగు భాషకు ఆకర్షణ శక్తి ఉందని రుజువు చేసే "తెలుగున్యూటన్" కోసమే ఎదురు చూస్తున్నాము. ఈ సర్వే ఫలితాలను అట్లాంటా, జార్జియాలో రాబోయే మెమోరియల్ డే (మే నెల 23- 24, 1998) నాడు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి ఆధ్వర్యంలో జరుగు "ప్రప్రథమ తెలుగు సాహితీ సదస్సు" లో ప్రకటిస్తాము. ఈ నాటి సర్వే ద్వారా గాని, లేదా **1998** మే **23, 24** వ తేదీలలో జరుగు సాహితీ సదస్సులోగాని మీ అభిప్రాయాలను తెలియ చేయవలసిందిగా కోరుతున్నాను. తెలుగు భాషా వ్యాప్తికి, అమెరికాలోని తెలుగు పిల్లలకు తెలుగు ఎలా నేర్పాలి అన్న విషయంపై చర్చకు, అమెరికాలో సంచార తెలుగు పాఠశాల (**Mobile Telugu School**) ఏర్పాటుకు తోడ్పడమని కోరుచున్నాను. అభిప్రాయ సేకరణ పత్రమును స్వీకరించి, మీ సమాధానాలు తెలియ చేయవలసిందిగా కోరుతున్నాను.

అభిప్రాయ సేకరణ పత్రము తయారీకి పలువురు పెద్దలు సహకరించారు, పేరుపేరున చెప్పటానికి చోటు లేదు కాబట్టి వారందరికీ నా వందనాలు.

Sept. 16, 1997

## అభిప్రాయ సేకరణ: అమెరికాలో తెలుగు భాషకు భవిష్యత్తు ఉందా?

అమెరికాలో తెలుగు భాష సంరక్షణకు, భాషావ్యాప్తికి, కలనయంత్ర సమాచార రహదారిలో ప్రయాణానికి అనుగుణంగా తెలుగును రూపొందించాలంటే, అమెరికాలో ఉన్న తెలుగువారు తీసుకోవలసిన చర్య ఏది? ఏ దిశలో ప్రయాణం చెయ్యాలి? అమెరికాలోని తెలుగువారి పిల్లలకే కాక తెలుగు నేర్చుకునే విద్యార్థులకెవ్వరికైనా తెలుగుభాషను ఎలా నేర్పాలి? ఈ ప్రశ్నలన్నీ తెలుగు భాషాభిమానులందరు ఆలోచించదగినవి.

అభిప్రాయ సేకరణ ఫలితాలను 1998 మే నెల 23, 24 వ తేదీలలో అట్లాంటా, జార్జియాలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి ఆధ్వర్యంలో జరగబోయే ప్రప్రథమ అమెరికా తెలుగు సాహితీ సదస్సులో ప్రకటించాలని ప్రయత్నం. అందువలన మీ విలువైన అభిప్రాయాన్ని తెలియ చేయవలసిందిగా కోరుచున్నాము.

## Opinion Survey about the Future of Telugu Language in USA.

(Please pass a copy of this questionnaire to your friends by E-mail or post)

We would like to formulate a policy to preserve, propagate and enrich Telugu language in US. Please help us with your answers. The results of this Survey will be presented at the First Telugu Literary Symposium of America, May 23-24, 98, in Atlanta, GA, organized by Vanguri foundation of America.

<u>మీ గురించి చెప్పండి: About YOU:</u>

1. (అ) పురుషుడు / స్త్రీ (ఇ) వయస్సు (ఉ) అమెరికాలో నివాసం: సం.

1. I am (a) M / F . (b) My age --- yr. (c) Length of Stay in US --- yr.

2. మీరు ఇంట్లో తెలుగులో మాట్లాడుకుంటారా? (అ) రోజూ (ఇ) అప్పుడప్పుడు (ఉ) మాట్లాడుకోము

2. Do you speak Telugu at home? (a) Regularly (b) Occasionally (c) Never

3. మీరు (అ) తెలుగు పుస్తకాలను చదువుతారా? (ఇ) ఇంటర్‌నెట్‌లో తెలుగు చదువుతారా?

3. Do you (a) read Telugu books? Y / N (b) have access to Telugu through Internet? Y / N

4. మీరు తెలుగులో కొన్నైనా ఉత్తరాలు రాస్తారా?

4. Do you write, atleast some, letters in Telugu? Y / N

5. అమెరికన్ పాఠశాలలో ఫ్రెంచి, జర్మను, రష్యను భాషలను నేర్పుతున్నారు గదా, అలాగే తెలుగును బోధించమని కోరవచ్చునా?

5. Should Telugu like French, German & Russian be taught in US schools? Y / N

<u>మీ పిల్లల గురించి చెప్పండి: About Your CHILDREN</u>

6. మీకు పిల్లలు ఉన్నారా? వారి వయస్సు ఎంత?

6 Do you have children? Y / N (b) Ages -- / -- /--- / ---

7. మీ పిల్లలు తెలుగు నేర్చుకోవాలని కుతూహల పడుతున్నారా?

7. Do they wish to learn Telugu? Y / N

8. మీ పిల్లలకు తెలుగు నేర్పాలని ప్రయత్నం చేసారా?

8. Did you try to teach Telugu to your children? Y / N

9. తెలుగు నేర్పుటకు వీలుగా పుస్తకాలు, విడియోలు, కంప్యూటరు పాఠాలు అవసరమా?

9. Do you need teaching materials to teach Telugu to your children? Y / N

10. ప్రతి సంవత్సరం వేసవి శలవులలో తెలుగు పాఠశాలను ఏర్పాటు చేస్తే మీ పిల్లలను పంపిస్తారా?

10. Do you wish to send your children to a summer school to learn Telugu in US? Yes / N

11. మీ విలువైన అభిప్రాయాన్ని తెలియచేయండి. Any comments you wish to make:

మీ సమాధానాలను, విలువైన అభిప్రాయాన్ని ఈ చిరునామాకు పంపండి: గవరసాన సత్యనారాయణ, 146 ప్లిమత్ డ్రయివ్, ఎపార్టుమెంటు 2 సి, నార్‌వుడ్, మేసాచుసెట్సు 02062-5482

Please send your answers to: Satyanarayana Gavarasana, 146 Plymouth Dr., #2C, Norwood, MA 02062
Phone 781-769-0060 FAX (please phone ahead) 781-769-0060, E-mail to GAVARASANA@MEM.PO.COM

# అమ్మవారి పూజే అమావాస్య

–రాధిక శాస్త్రి, Princeton Junction, NJ

దీపావళి అనే పదానికి దీపాల వరుస అని అర్థం. సంతోష సంబరాలు వెల్లి విరిసే ఈ పండుగ మొత్తం భారత దేశమంతటా జరుగుతుంది. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పద్ధతిలో జరిగే ఈ పండుగలో అన్ని ప్రాంతాలలో ప్రధానంగా కనిపించేది దీపాల వరుస, బాణాసంచా.

దీపలక్ష్మి పూజ:

దీపావళిని ఆశ్వయుజ బహుళ అమావాస్య నాడు జరుపుకుంటాం. ఆశ్వయుజ మాసం శరదృతువులోనిది. ఈ ఋతువు జగదంబకు అత్యంత ప్రీతికరమైనది. ఆశ్వయుజమాసం అమ్మవారి అర్చనలకు అత్యంత ప్రధానమైనది. ఈ మాసం మొదటిలో 'నవరాత్రులు' అమ్మవారి పూజలుగా దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పూజలు దుర్గ, లక్ష్మీ, సరస్వతుల ఆరాధనతో ముగురమ్మలపై భక్తి భావ ప్రకటనతో అత్యంత వైభవంగా జరుగుతాయి.

ఆశ్వయుజ మాసం పూర్తి అయ్యే 'అమావాస్య' రోజు కూడా అమ్మవారి పూజే. దీనికి పురాణ ప్రాముఖ్యం ఉంది. అమావాస్య నాటి (రాత్రి) గాడాంధకారంలో, దేవీ ప్రతిరూపమైన జ్యోతిని ఆరాధించాలి కాబట్టి దీపలక్ష్మీ పూజ.

సంపదలిచ్చే దీపం:

భగవంతుడు జ్యోతి స్వరూపుడు, తేజోమూర్తి. జ్యోతి జ్ఞానానికి సంకేతం. ఆ వెలుగే ఆనందానికీ, ఉల్లాసానికీ, ఉత్సాహానికీ, శాంతికీ ప్రతీక. వెలుగే సంపద, సంపదే ఆనందం. కనుక జ్యోతి సంపత్స్వరూపం కూడా. ఈ కారణం చేతనే దీపాన్ని లక్ష్మీరూపంగా భావించి, జగదంబ పూజలకు ప్రాధాన్యమిచ్చే ఆశ్వయుజ మాసంలో అమావాస్యనాడు లక్ష్మీపూజ చేయడం ఆచారమైంది.

'దీపం జ్యోతి పరబ్రహ్మ' అని మన ఆర్ష సాంప్రదాయం. 'జ్ఞానం' అనే జ్యోతి 'అజ్ఞానం' అనే అంధకారాన్ని పోగొడుతుంది. కాబట్టి జ్యోతి అంటే జ్ఞానం. జ్ఞానం వల్లనే దైవ సాక్షాత్కారం జరగ గలదు. కనుకనే దైవపూజలో దీపారాధనకు ప్రాముఖ్యం.

సంధ్యాదీపం:

దీపారాధనలో సంధ్యా దీపానికి మిక్కిలి ప్రాశస్త్యం ఉంది. ప్రభాత, సాయం సంధ్యలలో దీపాన్ని వెలిగిస్తాం మనం. రాత్రి చీకటిని పారద్రోలడానికి సాయం సంధ్య నాంది పలుకుతుంది. 'తమసోమా జ్యోతిర్గమయ' అనే వేద వాక్కుకి ఆచరణ రూపమే దీపారాధన. అజ్ఞాన తిమిరం నుండి జ్ఞాన కాంతితో ప్రకాశించే దివ్యధామం వైపు సాగించే ప్రయాణానికి ప్రతీక దీపార్చన. దీపాన్ని ఆవు నేతితో గాని, నువ్వుల నూనెతో గాని లేదా ఆముదముతో గాని వెలిగించాలని శాస్త్రం.

'సాజ్యం త్రివర్తి సంయుక్తం...' అన్న శృతివాక్యం ప్రకారం – వత్తులు మూడు గానీ, మూడు వత్తులనూ కలిపి ఒకటిగా చేసిగాని వెలిగించాలి. దీపారాధన చేయని ఇల్లు ఇల్లు కాదు అని మనవారి ప్రగాఢ నమ్మకం అందుకే ఇంటికి దీపం ప్రధానమయింది. దేవుని ముందు, తులసి ముంగిట దీపం – నిత్యం మన భారతీయ సాంప్రదాయం. ఆ దీపాలని వివిధ వరుసలలో ఇంటి ముంగిట అందంగా అలంకరించి అంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతుల ప్రసారానికి సంకేతంగా జరుపుకునే పండుగే – దీపావళి.

దీపమే దేవీరూపం:

దీపజ్యోతిలో మూడు విధాలైన కాంతి భాగాలు ఉంటాయి. మొదట ఉన్నది నీలం. రెండవది కొద్దిగా తెలుపు కలిసిన బంగారు వన్నె. మూడవది ఎరుపు కలిసిన సువర్ణ కాంతి. ఈ మూడు కాంతులు వరుసగా దుర్గ (కాళి), సరస్వతీ, లక్ష్మీ దేవతలకు ప్రతీకలు. ఈ ముగురమ్మల రూపమే దీపజ్యోతి. ఈ భావనతో దీపారాధన చెయ్యాలి. శక్తి, విద్య, ఐశ్వర్యం ప్రసాదించే దైవీశక్తి జ్యోతి స్వరూపం. ఈ ముగురమ్మల కృప మనపై ఉండాలనీ, అమ్మ చల్లని చూపులు మనపై ప్రసరించాలనీ అందుకే 'దీపారాధన' అని మన పురాణాలు చెపుతున్నాయి.

త్రాహి మాం నరకాత్ ఘోరాత్
దివ్యజ్యోతిర్నమోస్తుతే॥

'ఓ దివ్యజ్యోతీ! నన్ను ఘోరమైన నరకం నుండి రక్షించు' అని ప్రార్థించారు మన ఆర్య ఋషులు. 'నరకం' అంటే దుఃఖం, అజ్ఞానం, అంహంకారాది గుణాలు. వాటి బారినుండి తప్పించి దివ్యగుణాలను కలిగించే జ్ఞాన సాధన – ఈ జ్యోతి పూజ.

అమావాస్య పుణ్య తిథి:

అమావాస్య, పౌర్ణమి – ఈ రెండూ పూర్ణ తిథులు, పుణ్య తిథులు. ఈ దినాలలో దైవ సాధనలు గొప్ప ఫలాన్నిస్తాయి, అంతే కాదు. మంత్ర తంత్రాలు ఫలవంతం కావడానికి కూడ ఇది అనుకూల సమయం. గ్రహస్థితి ప్రకారం దైవశక్తులను సాక్షాత్కరింప చేసుకోవడానికీ, మనలో ఆ దివ్య శక్తులను జాగృతం చేసుకోవడానికి ఇది అనుకూలమైన కాలం. కనుక, ఈ పూర్ణ తిథులలో దైవారాధన, నామజపం, స్తోత్ర పఠనం, మహా మహిమాన్వితం. కనుకనే, లక్ష్మీ సహస్రంలో, 'పూర్ణిమ', 'అమావాస్య' అమ్మవారి నామాలుగా చెప్పబడ్డాయి. కనుక దేవీరూపమైన ఈ శరదృతువులోని ఆశ్వయుజ అమావాస్యనాడు, ఆ తల్లి పూజగా దీపావళిని జరుపుకునే సాంప్రదాయం ఏర్పడింది.

'నరకాసుర వధ' – వేరే కథ:

దీపావళికి సంబంధించిన 'నరకాసుర వధ' కథ ఒకటి ఉంది. కానీ దీపావళికి ముందు రోజున చతుర్దశి నాడు నరకుడు అనే రాక్షసుడు సంహరింప బడ్డాడు గనుక ఆ చతుర్దశిని 'నరక చతుర్దశి' అంటాం. ఆ మరుసటి దినం 'దీపావళి అమావాస్య'ను మరింత ఉత్సాహంగా జరుపుకుంటాం. అంతేకాని ఆనాటినుండే దీపావళి పండుగ ప్రారంభం కాలేదు. నరకాసుర వధకు పూర్వం నుండి దీపావళి ఉత్సవం ఉంది. నరకాసుర వధ ప్రశస్తి కేవలం నరక చతుర్దశికి మాత్రమే పరిమితం. దీపావళినాడు లక్ష్మీ పూజ (దేవీపూజ) ప్రధానం.

మరొక విషయం – నరకాసురుని సంహరించినది శ్రీకృష్ణ పరమాత్మ, సత్యభామ కాదు. సత్యభామ నరకాసురుని సంహరించినదన్న కథ తెలుగు భాగవతంలోని కల్పన. సంస్కృత మూలంలో వ్యాస మహర్షి చెప్పిన దానిని సమగ్రంగా పరిశీలిస్తే, శ్రీకృష్ణుడే నరకాసురుని వధించినట్లు స్పష్టమౌతుంది. కాలక్రమంలో కొందరు ప్రజలు 'దీపావళి దేవీపూజ' అని మరచి బాణసంచాలను ఉత్సవంగానే పరిగణించడం జరుగుతోంది. బాణసంచాలు సంబరంలో ఒక భాగం మాత్రమే. అంతేగాని అదే ప్రధానం కాదు. ముఖ్యమైనది లక్ష్మీపూజ, దేవీ స్వరూపమైన దీపారాధన. ఆ తరువాతే మన సరదాకోసం జరుపుకునే బాణసంచాల వేడుక.

'బ్రహ్మజ్యోతి స్వరూపంచ...' అన్న మహర్షుల దర్శనం ప్రకారం దైవం జ్యోతి స్వరూపుడు.

ముగురయ్యలూ దీపంలోనే:

దీపం ముగురమ్మలకే కాదు, ముగురయ్యలకూ కూడ చిహ్నమే. నీలకాంతి విష్ణువుకూ, ధవళకాంతి శివునికీ, స్వర్ణకాంతి బ్రహ్మకూ ప్రతీకలు. ఈ మూడు కాంతులూ కలిసిన జ్యోతి (దీపం) ముగురయ్యలకూ ముగురమ్మలకూ సంకేతం. బ్రహ్మ, విష్ణు, శివాత్మకమే భగవత్స్వరూపం. ఆదే జ్యోతి స్వరూపం. ఆకాశంలో వెలిగే జ్యోతి సూర్యుడు. ఆ సూర్యుని 'విరించి నారాయణ శంకరాత్మనే' అని మనం ప్రార్థిస్తాం.

దైవం యొక్క అభేద (అద్వైత) స్థితి భగవంతుడు జ్ఞాన స్వరూపుడనే తత్వాన్ని తెలియజేసే భావన – ఈ దీపారాధన.

# హైదరాబాదు లేఖ – అక్టోబరు, 97

ప్రధాని గుజ్రాల్ న్యూయార్క్ పర్యటనచేసి ఇండియా చేరారు. ఒకవైపు సంప్రదింపులు జరుగుతుండగానే సరిహద్దులలో భారత్–పాక్ సైనికుల కాల్పులు జరుగుతున్నాయి.

పసుపుపై పేటెంటు హక్కును వాషింగ్టన్ సంస్థ కోల్పోవడంద్వారా భారత దేశము తక్కిన తృతీయ ప్రపంచ దేశాలు విజయాన్ని సాధించాయి. వేపపై మాత్రం లోగడ భారత్ తన హక్కును కోల్పోయింది. జన్మాష్టమి, గణేశచవితి పండుగలు వైభవంగా జరిగాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవాస భారతీయులకు ఓటింగ్ హక్కుతో సహా ద్వంద్వసభ్యత్వం ఇవ్వాలనే ఆలోచన ఒకటి సాగుతోంది. ఆర్థికంగా డాలరు బలపడి రూపాయి పడిపోయింది. జమ్మూ సరిహద్దులో పాకిస్తానీ వారు జరిపిన కాల్పుల ఫలితంగా పరోక్ష యుద్ధ వాతావరణం ఏర్పడింది. మహారాష్ట్ర గుజరాతులలో వరదలవల్ల మళ్ళీ వందలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అక్కడి పరిస్థితి అలా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో అనావృష్టి వల్ల కరువు ఏర్పడింది. పెట్రోలు ధరలు మళ్ళీ పెంచారు. రైలు, విద్యుత్ ధరలు పెంచబోతున్నారు. వినాయక చవితి విషయంలో ఈసారి వివాదం వచ్చింది. చివరకు సాయణ సిద్ధాంతం ప్రకారం తదియతో కూడిన చవితి అంటే సెప్టెంబరు 5 నాడే పండుగ జరుపుకున్నారు. నేర చరిత్ర కలిగిన వారికి టిక్కెట్లు ఎన్నికలలో ఇవ్వకూడదని ఎన్నికా కమీషన్ సూచించినా ములాయం సింగ్ ఇందుకు ఒప్పుకోవటంలేదు. విశాఖపట్నంలో హిందూస్థాన్ గాస్ సంస్థలో జరిగిన అగ్నిప్రమాదంలో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. కోట్ల ఆస్తినష్టం జరిగింది. ఉత్తరప్రదేశ్‌లో బి.జె.పి. తిరిగి అధికారంలోకి వచ్చింది. 1998 ఫిబ్రవరిలో లోక్‌సభకు మళ్ళీ ఎన్నికలు జరుగుతాయని అనుకుంటున్నారు. కొత్త ఓటర్ల లిస్టులు కూడా సిద్ధమవుతున్నాయి గుజరాత్‌లో వాఘేలా సర్కారుకు కాంగ్రెసు మద్దత్తు ఉపసంహరించుకోబోతున్నది. అమెరికన్ కన్సొలేట్‌లో "వీసా" విధానాన్ని కొంత సరళీకృతం చేశారు. ఇదివరకటి లాగా ఎక్కువ సేపు వేచివుండవలసిన అవసరంలేదు– ఇంటర్వ్యూలు కూడా తక్కువే!! గాంధీ జయంతిని ఎవరూ పట్టించుకోవటంలేదు. బ్రాందీయుగంలో గాంధీ ఎందుకు? పోర్‌బందర్ గాంధీజీ జన్మస్థలం. అక్కడి "కీర్తి మార్గ్" వెళ్ళే త్రోవలోనే పెద్ద ఎత్తున సారాయి వ్యాపారం సాగిస్తున్నారు. దూరదృష్టిలేని విద్యుత్ విధానాల వల్ల మళ్ళీ రోజూ విద్యుత్ కోత తప్పనిసరి అవుతున్నది. నవంబరు ఒకటవతేదీ నుండి ఉదయం–వార–దిన పత్రికలు మార్కెటులోకి రాబోతున్నాయి. "ఉదయం" కొత్త సంపాదకుడు, కనకాంబర రాజు గారిని ఆంధ్రవిశ్వ కళా పరిషత్ "కళా ప్రపూర్ణ" బిరుదంతో సత్కరించింది. ఈనెల రాజ్యసభకు కొత్త నామినేటెడ్ సభ్యులలో సి.నా.రె. ఉన్నారు.

న్యూజెర్సి లో నిర్మించిన "గీతాంజలి" టెలీ సీరియల్ (వాస్తవ కథలాంటిది) ఈ.టి.వి.లో ధారావాహికంగా వస్తోంది. ఈ సీరియల్‌లో సుమతి (జననీ కృష్ణ) తన కూతురును తెలుగుదనం లేకుండా చూడాలని అనుకుంటుంది. ఇది చాలా సహజంగా చిత్రీకరింపబడింది. ఐతే దీని అనర్థాల ఫలితంగా వచ్చేతరంలో తెలుగు మాట్లాడటం కూడా రాని " అమెరికన్ తెలుగూస్" మిగిలిపోవడం ఒక యదార్థమవుతుంది.

మూడు నెలల క్రితం తెలుగుజ్యోతిలో దామెర్ల రామారావు గారి పై శైలజ సోమయాజులు గారు చక్కని వ్యాసం వ్రాశారు. అయితే ఆ మహా చిత్రకారుణ్ణి రాష్ట్ర ప్రభుత్వం కాని విశ్వవిద్యాలయాలు కాని ఇక్కడ సంస్మరించుకోక పోవటం కృతజ్ఞతారాహిత్యం అనిపించుకుంటుంది.

ముఖ్యమంత్రికి పితృవియోగం సంభవించింది. గాయని ఎస్.జానకికి భర్తృవియోగం కలిగింది. బొంబాయి సంగీత సామ్రాట్ గుల్షన్ కుమార్‌ను చంపించింది మరొక సంగీత దర్శకుడు నాదిమ్ అని పోలీసులు చెప్పారు. కేసు నడుస్తున్నది. ప్రముఖ కమ్యూనిష్టు జాతీయ నాయకుడు ఫరూఖీ, సంఘ సేవకురాలు మదర్ థెరీసా కన్నుమూశారు. హిందీనటుడు అనూప్‌కుమార్ పోయారు. ఒకనాటి ప్రముఖ రచయిత సూరంపూడి సీతారాం వృద్ధాప్యంతో కన్నుమూశారు.

ఈ జాబు పోస్టుచేసే సమయానికి విశాఖపట్టణంనుండి గుంటూరువరకు తుఫాను భీభత్సాన్ని సృష్టిస్తున్నది. పి.వి. నరసింహారావుగారిపై హవాలాకేసులు బిగుసుకొన్నాయి. చారిత్రకనవల శతాబ్ది ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నాయి. తెలుగుజ్యోతి పాఠకులకు దసరా, దీపావళి శుభాకాంక్షలతో..

**మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ , ఎం.ఏ., పి.హెచ్.డి.**

2–2–647/B, Central Excise Colony, Hyderabad - 500 013, AP, India. Phone: (040) 7614668.

---

## సూర్యాష్టకం

1 అరుణారుణ రూపాఖ్యాం అరుణాద్రి సంశోభితం
ఏకచక్రధరం శివం తం సూర్యం ప్రణమామ్యహమ్!

2. జగజ్జీవకారకం జగదేక చక్షుషంచ
గ్రహమండల మధ్యస్థం తం సూర్యం ప్రణమామ్యహమ్!

3. సప్తాశ్వరథమారూఢం కాలప్రమాణ నిర్దేశకం
ఆదిత్యం ఆదినారాయణం తం స్యూం ప్రణమామ్యహమ్!

4. బాలభాస్కర భాసురం మధ్యాహ్న మార్తాండబింబం
గోధూళి రంజితరవిం తం స్యూం ప్రణమామ్యహమ్!

5. ప్రాక్పశ్చిమ సంధాయినం ప్రజామిత్రం ప్రజాపతిం
కర్తవ్య ప్రతిబోధకమ్ తం స్యూం ప్రణమామ్యహమ్!

6. ప్రభవార్కం పద్మప్రియం ప్రత్యక్ష పరమేశ్వరం
త్రిమూర్తి నమస్కృతంచ తం స్యూం ప్రణమామ్యహమ్!

7. సర్వశాస్త్ర విశారదం సర్వకళాప్రపూర్ణంచ
ఆంజనేయ గురువారం తం స్యూం ప్రణమామ్యహమ్!

8. తేజస్వినం తిమిరాపహం సుధాకరప్రకాశకం
పరంజ్యోతిం ప్రభాకరం తం స్యూం ప్రణమామ్యహమ్!

సూర్యాష్టకమ్ సర్వోత్కృష్టం సర్వవేద సమన్వితం
సర్వారిష్టనివారకం సర్వరోగ హరం శుభం
సర్వాభీష్టప్రదం పుణ్యం సద్యోజాత ఫలప్రదం
సర్వకాలం యః పఠేన్నరః సర్వసిద్ధి సనాప్నుయాత్.

–కే .వి.ఆర్. సత్యమూర్తి
Nujiveedu, AP

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- **Business** ✦ **Executive**
- **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (10)

## ఆంధ్రా టాగూర్ – అడవి బాపిరాజు

–డా. కల్లూరి శ్యామల, New Delhi

ఆంధ్రదేశంలో కాకుండా ఏ బెంగాలీ బాబుగానో పుట్టివుంటే అడివి బాపిరాజు ఏ కీర్తి శిఖరాలని అధిరోహించి వుండేవాడో అని చాలాసార్లు అనేకమంది ఆంధ్ర ప్రముఖులు అభిప్రాయం వెలిబుచ్చుతూ వుంటారు. గత సంవత్సరం ఆంధ్ర దేశంలో వీరి శత జయంతుత్సవాలు జరిగాయి. ఆ సందర్భంలో వీరి సాహిత్యం అంతా పునః ప్రచురింప బడింది. 'అడివి బాపిరాజు కవితా సంకలనం' అనే పేరుతో రెండు సంపుటాలు వెలువడ్డాయి. వీరి శశికళ ఇంతకు ముందే జయంతి పబ్లికేషన్స్ వారి ద్వారా వెలువడింది. 1895లో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జన్మించారు. రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో బి.ఎ., మద్రాసులో లా పట్టాలు పొందారు. కొంతకాలం ప్లీడర్ వృత్తి కూడా చేశారు. తర్వాత 'మీ జాన్' అనే పత్రికకి సంపాదకులుగా కొంతకాలం, ఆంధ్ర జాతీయ కళాశాల ప్రిన్స్‌పాల్‌గా కొంతకాలం పని చేశారు, కొన్ని సినిమాలకి ఆర్ట్ డైరెక్టర్‌గా కూడ పని చేశారు. వీరి మరణం 1952లో జరిగింది. సాహిత్య రంగంలో వీరి కృషి కవిత్వంలో కంటే నవలలో ఎక్కువగా గుర్తింపు పొందింది. నారాయణరావు, గోనగన్నా రెడ్డి, తుఫాను, హిమబిందు, అడవి శాంతిశ్రీ, కోణంగి, నరుడు మొదలైన పేరెన్నికగన్న నవలలు రాశారు. గోనగన్నా రెడ్డి, అడవి శాంతిశ్రీ లాంటి చారిత్రక నవలలు చదివితే చరిత్ర ఎంతో రచయిత కల్పన ఎంతో తెలియదు. కళ్ళకి కట్టినట్టుగా ఆంధ్ర శాతవాహనుల వైభవాన్ని, కాకతీయుల రెడ్డిరాజుల ప్రాభవాన్ని కథా కథన శైలిలో అనన్య సామాన్యమైన ప్రతిభతో చిత్రించారు. బాపిరాజుగారి చారిత్రక నవలలు చదివితే ఆంధ్రుల చరిత్ర, సంస్కృతీ వైభవం ఎంత వున్నతమైనవో తెలుస్తుంది. చరిత్ర పేరుతో మన స్కూళ్ళలో, కాలేజీలలో విద్యార్థులకి ఎక్కించే పాఠాలకంటే ఈ నవలలు ఎక్కువ విశిష్టంగా, భిన్నంగా చారిత్రక దృక్పథాన్ని, చరిత్ర ప్రాధాన్యాన్ని తెలియ చెప్పుతాయి.

ఇక కవిత్వానికి వస్తే శశికళ కాకుండా, 'శిల్ప బాల', 'అంజలి', 'పచ్చగడ్డి పూల పళ్ళెము', 'వనమాల' మొదటి సంపుటంలోను, 'తొలకరి', 'గోధూళి', 'శశికళ', 'చిగురుటాకులు', 'అవీ–ఇవీ' అనే పేరిట పద్నాలుగు కవితలు వెలువడ్డాయి.

కవితా పరిశీలనకి వస్తే మొట్ట మొదటిగా వీరి కవిత్వం చదివిన వాళ్ళకి స్ఫురించేది వీరి ఆంధ్రత్వం. ఇక పదహారణాల ఆంధ్రుడు తన దేశ చరిత్ర, సంస్కృతి, భాష ఆచార వ్యవహారాల గురించి ఎంత అధికారంతో, ఎంత అభిమానంతో ఎంత అందంగా రాయగలరో ప్రత్యక్షంగా చూపించిన కవి బాపిరాజు. అతి సులభమైన శైలి, అచ్చమైన తెలుగు చదువుతున్నామనిపించినా వీరి నవలలు చదువుతుంటే వీరి భాషలో కనిపించే కవిత్వం వీరి కవిత్వం చదువుతుంటే అప్పుడప్పుడు లోపించిందనిపిస్తుంది. ఉదాహరణకి తొలకరిలో 'ప్రకృతి – పూర్వమానవ నిర్మితమగు పనులు' అని ఒక ఖండిక వుంది. శీర్షికతో సహా పూర్తి ఖండిక గద్యం కంటే భిన్నంగా అనిపించదు.

గగనమున కెగ్గబాకు కొండలు
లోతు తెలియని పెద్దయలలను
గంభీరమగు కాంతారములు
ముదము నిచ్చును హృదయమునకున్

అలాగే 'పాలిపాట'లో

పసిడి బంగారము–పండిన గడ్డిలో
పచ్చని గింజలు పడిపోయి వుండె

మా భాష అనే ఖండిక కూడ అలాగే పేలవంగా అనిపిస్తుంది. అయితే అన్ని రచనలూ పేలవంగా వుంటాయా అనుకుంటే వరద గోదావరి లాంటి కొన్ని ఖండికలు సహజసిద్ధమైన లయతో వుర్రూత లూగిస్తాయి. ఇప్పటికీ గోదావరి నది మీదనుంచి రైలు వెడుతుంటే ఆ గోదావరిని చూస్తూ ఆ పాట మననం చేసుకోకుండా వుండలేము.

ఉప్పొంగి పోయింది గోదావరి
తాను తెప్పున్న ఎగిసింది గోదావరి
కొండల్లు వురికింది కోనల్లు నిండింది
ఆకాశ గంగతో హస్తాలు కలిపింది ॥ఉప్పొంగి॥
అడవి చెట్లన్నీని జడలోన తురిమింది
ఊళ్ళు దండలు గుచ్చి మెడలోన దాల్చింది ॥ఉప్పొంగి॥
వడులలో గర్వాన నుడులలో, సుడులలో
పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహించి వచ్చింది ॥ఉప్పొంగి॥
శంఖాలు పూరించి కిన్నెరలు మీటించి
శంకరాభరణ రాగాలాప కంఠియై ॥ఉప్పొంగి॥
నరమానవుని పనులు శిరమొగ్గి వణికాయి
కరమెత్తి దీవించి కదలికే నడిచింది ॥ఉప్పొంగి॥

వరదల్లో గోదావరి తల్చుకుంటే వళ్ళు పులకరిస్తుంది, భయంతో ఉద్వేగంతో, ఉత్సాహంతో కూడ! కొండలు, కోనలు తుడిచి పెట్టుకు పోతాయి. అడవులు వూళ్ళు అన్నీ ఏకమైపోతాయి. పరవళ్ళు త్రొక్కుతూ నది ప్రవహిస్తూ వుంటే మానవుడు అన్ని పనులూ ఆపేసి శాంతించమని నదీమతల్లిని శిరసు వంచి ప్రార్థిస్తాడు! తల్లి గోదావరి కరమెత్తి దీవించి కడలిలో కలుస్తుంది. వీరి గోదావరి వరద గోదావరి. అయినా చివర్లో శాంతించి తల్లిలా దీవిస్తుంది. విశ్వనాథవారి కిన్నెరసాని చదివితే సాగరుని మోహతాపం నుంచి తప్పించుకోవాలనుకునే సాధ్వి కిన్నెరసాని ఏ విధంగా తల్లి గోదావరి గర్భంలో తల దాచుకుంటుందో విశ్వనాథవారు అద్భుతంగా వర్ణిస్తారు. కవుల కల్పనలలో ఆంధ్ర నదులు ఎన్నో రూపాల్లో కనిపిస్తాయి. కృష్ణవేణిని గురించి బాపిరాజుగారి గోనగన్నా రెడ్డి 'కృష్ణవేణీ! నీలనదీ! ప్రేమమయీ! అనేకాంధ్ర సార్వభౌమ సహచరీ!' అని తలుచు కుంటాడు. అదే కృష్ణవేణి వేరొక కవితలో

ప్రవహించు కృష్ణా! ప్రవహించు దేవీ!
ప్రవహించు నాదు బ్రతుకు వనాల జవరాల!
..............................................
..............................................
కలహంస వాహినీ జలరూప వ్యోమాంగి
కలగీత మెత్తు నా గళము మధువులు నింపి

శిల్పలయాక్షేత్ర కల్పక కళామూర్తి
శ్రీశైల దివ్య శిఖరేశ పాదాత్మ
పులకితాత్మవు దేవీ! పుణ్య చరితవు క్రిష్ణ

కృష్ణవేణి అనే మరో ఖండికలో 'ఇరుల పోలు నీ జడలో విరులమాలనై పొదిగితి' అని రాస్తారు.

ఇక్ష్వాకుల కాంతా పగ
లాక్షారుణ దీప్తయశము
రెడ్డి కులాంగన కుంకుమ
పరిమళించెనీ ఒడ్డుల
నీలోలా కలకంఠము
లీలా శుక గీతమ్మున
నీపాదాంచిత కింకిణీ
నృత్యమయ్యె క్షేత్రయ్యగ
నీలి కలువలైన నీకనులు
మేలమాల ప్రియసూక్తులు
హలదేవు గాథలుగా

ఆంధ్రుల గీతం, ఆంధ్రుల నృత్యం, ఆంధ్రుల గాథలు, వారి దేవాలయాలు, శిల్పాలు, స్థూపాలు ఆంధ్రవిష్ణువు ప్రియకాంతయైన ఈ కృష్ణవేణీ తీరాన రకరకాలుగా వుద్భవించి, వికసించి, నాటికీ నేటికీ ఏనాటికీ తరగని నిధిగా విలసిల్లుతున్నాయి. కవుల కల్పనలో, గాయకుల గానంలో, చిత్రకారుల చిత్రాలలో, శిల్పాలలో, నదులు వాటి తీరు తెన్నులు కటాక్ష వీక్షణాలు, భీషణ వరదోత్పతాలు ప్రతిఫలించి దేశ ప్రగతి, సంస్కృతిని తీర్చి దిద్దాయి. గోదావరిలాగా నిండైన ప్రౌఢ ముత్తయిదువ కాదు కృష్ణ. ఉల్లాసంతో ఉరకలు వేసే యవ్వన లావణ్యవతి, సుకుమారపు ప్రోగు. అందుకే కృష్ణ ఆంధ్ర కవులని గాయకులని శిల్పులని ఆకట్టుకుంది.

అల్లాగే ఆంధ్రుల పండగల మీద బాపిరాజుగారు కొన్ని కవితలు రాశారు. ఉగాది, దీపావళి, సంక్రాంతి, వసంత పూర్ణిమ, అట్లతద్ది లాంటి గేయాలు శశికళ, దీపమాల, పచ్చగడ్డి పూలపళ్ళెము, చిగురుటాకులు, అనే ఖండ కావ్యాలలో ప్రచరితమయ్యాయి. సంక్రాంతిని గురించిన పద్యము ఒక యెత్తూ, సంక్రాంతి సమయంలో తెలుగు నాట కనిపించే బసవన్న, పాడిపంటలు, సాయంకాలం ఇళ్ళను చేరే గోమాతలు, పండగల్లో ఇంటికి వచ్చే అల్లుళ్ళు, బావ మరదళ్ళ సల్లాపాలు, అన్నిటి మీద వీరు కవితలు వ్రాశారు.

ఉదాహరణకి,

బావా, బావా! పన్నీరు
బావకు చెవిలో గన్నేరు
బావదాటెను బుడమేరు
బావకు దిగెను పల్లేరు

గంగిరెద్దులో...

ప్రభువుగారికీ దణ్ణంపెట్టు
పాదం వచ్చి భక్తిని పెట్టు
డూడూడూడూ బసవన్నా!
మోసం చేసును మునసబుగారు
కక్షల కట్టును కరణంగారు
కలిమి కలిగిన కాపులు వీరు
డూడూడూడూ బసవన్నా!
ఏడుకొండలా వెంకన్నండి
వెండికొండలా ఈశరుడండి
పసిడి కొమ్ములా బసవన్నండి
డూడూడూడూ బసవన్నా!

చివరగా లేపాక్షి బసవయ్యలో గోవుల పట్ల, అందులోను ఉన్నత జాతి ఒంగోలు, పెనుగొండ గోవులమీద ప్రజల మక్కువని భక్తిని ప్రతిబింబిస్తూ 'నంది పర్వత జాత నవ పినాకినీ జలము నీ స్నాన సంస్పర్శని నిలువునా పులకించు! ఒంగోలు భూమిలో పెనుగొండ సీమలో నీ వంశ మీనాడు నిలచింది గర్వాన!' అని పాడుకుంటారు. ఇంతకుముందు చెప్పినట్టు వీరు కవేకాకుండా ఉత్తమ నవలా రచయుత కూడ వీరి నారాయణరావుకి ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారు వేయిపడగలతోపాటు పురస్కారమిచ్చి గౌరవించారు. వీరు కవి, చిత్రకారుడు, శిల్పి కూడ. సున్నితమైన వ్యక్తిత్వం వున్నతమైన భావాలు, కలలు కలిగి విరాట్ దృష్టి మన్న స్రష్ట, ద్రష్ట శ్రీబాపిరాజు. వీరికి తగినంత గుర్తింపు ఆంధ్రదేశం ఇవ్వలేదనే చెప్పాలి. కనుకనే వీరి ప్రతిభ ఆంధ్రదేశానికి పరిమితమైంది. అయితే శత జయంతుత్సవాలలో అముద్రిత రచనలతో సహా అన్ని కవితలు పునః ప్రచురించ బడ్డాయి. వీటిని ఆంగ్లీకరించ గలిగినా, తక్కిన భారతీయ భాషల్లోకి అనువదింప గలిగినా బహుశః వారి ప్రతిభకి తగిన గుర్తింపు తీసుకు వచ్చి జాతి వారి ఋణం తీర్చుకోగలదేమో!

## నిజమైన ఆస్థి

ఒపికున్న న్నాళ్ళు
వూడిగం చేయించుకుని
ఒపిక తగ్గిననాడు
మాకెవరికీ నువ్వు
అక్కరలేదని
వట్టిపోయిన గేదెను
వెళ్ళగొట్టినట్లు,
కొడుకులు బయటికి
తరిమేసిన ఆతల్లికి
నెరసిపోయిన జుట్టు
వంగిపోయిన నడుము
ముక్కు పై నిలవలేననే
ఆ కళ్ళజోడు
క్రిరుమనే తెగిపోయిన
కాళ్ళజోడు
వూతగా ఉన్నాననే
కర్ర చెప్పుడు
ముడుతలు పడ్డ
శరీరం
ఎండిన రక్తమాంసాలు
ఇవే ఇవే ఆ తల్లికి
మిగిలిన ఆస్తులు.
తల్లిప్రేమను
అర్థం చేసుకోలేని
కళ్ళుకూరుకుపోయిన
ఆ కొడుకులకు
కరెన్సీ నోట్లే
తల్లిప్రేమకంటే
నిజమైన ఆస్తులు.

– జి. సంధ్యాప్రసాద్
Vijayawada, AP

(మరి ఆ కొడుకులలా తయారవ్వటానికి కారణం ఇంట్లో వ్యవహారాలు కాదూ! కి.ర.)

# మాతృవేదన

తే॥గీ॥ అదిగొ! ఆగస్టు పదునైదు యంతలోనె
తిరిగి వచ్చెను యీయేడు తేజమొప్ప
దేశ స్వర్ణ జయంతిసంతృప్తితోడ
ఉద్ధృతముగ నేడు జరిపెడు యుత్సవముగ

తే॥గీ॥ పొందికగ గట్టియున్నట్టి యందమైన
పెద్ద జెండాను పిల్లలు, పెద్దలెల్ల
గుంపు గూడగ, శ్రద్ధయే పెంపు మీర
ఎగురవేసెను యొక పెద్ద యింపుగాను

తే॥గీ॥ గగన ధామంబు పైనుండి కరుణతోడ
ప్రేమ, వాత్సల్య భావాలు పెనగినట్లు
దేశమాతయె యందించు దీవనలుగ
రాలిపడె పూలరేకులు నేలమీద

తే॥గీ॥ పులకరింపగ నామేను పుడమినుండి
పూజ్యభావమ్ము హృదయాన పొంగిపొరల
మాతృదేశపు భక్తితో మనసు నిండ
తలను పైకెత్తి జూచితి తన్మయమున

మ॥ తగునంచున్ ప్రభవింప శ్వేతముప్రశాంతౌన్నత్య భావంబులన్
తెగువన్, త్యాగము మేళవించుచు మహాతేజంపు కాషాయమున్
అగుపింపన్ హరితమ్ము భాగ్యములకే యాకార మన్నట్లుగాన్
గగనంబందున వ్యాప్తి జెందెను పతాకాదీధితుల్ యెల్లెడన్

ఆ తరువాత

తే॥గీ॥ ప్రథమ భారత స్వాతంత్ర్య రణవిధముల
ఝాన్సిరాణి, బోసుల ధైర్యసాహసముల
గాంధి, నెహ్రూలకున్నట్టి ఘనతలెల్ల
లాలు బహదూరు, సర్దార్ల లాఘవముల
దేశనాయకు చరితల తిరిగి దలచి
వేడుకలనెన్నొ జేసిరి విసుగు లేక

ఆ మరునాడు ప్రాతఃకాలమున, జెండాను తీసి పదిల పరచుటకు నేను పోగా, అక్కడ

ఉ॥ ఏడ్చుచు గానుపించె నొక యింతియు, గుండె ద్రవించు రీతిలో
పూడ్చుకు బోవునేమొయన బొంగురు వోవుచునున్న గొంతుతో
ఏడ్పు కతంబు జెప్పుమని, యెవ్వతె వీవని మోము జూడగా
ఊడ్చుకు బోయినట్లులది యున్నది శాంతి, సుఖంబు లెవ్వరో

ఆ॥వె॥ ఉగ్గబట్టుకొనుచు, యుద్వేగ మంతయు
కనులలోన నీరు గ్రమ్మ కొనగ
పక్షి నొకటి జూపి బావురు మనుచును
చెప్ప దొడగె నామె చిత్తమిటుల

కం॥ పెంచితి కాకపికంబుల
నుంచితి నొక గూటిలోన, నురుకుచు బోయల్
వంచన సేయగ రాగా
సంచితముగ రెండు జెలగె సౌహార్ద్రముతో

కం॥ బోయలు పన్నిన వలల న
పాయము గుర్తించి మెలగి, బాధలయందున్
సాయము జేయుచు బొందుచు
మాయల నెదిరించె నవియు మాన్యత పెరుగన్

కం॥ విసిగిన బోయలు వెడలగ
పసికందుల వదలివేసి, బహు సంతోషిం
చె సగర్వముగా నవియును
అసి ధారగ సాగిన తమ యౌద్ధత్యముకున్

ఆ॥వె॥ చిక్కులెన్నొ పడ్డ శిశిరము గతియించి
కాలగతిని యంత కదలి వచ్చె
ఆశలెన్నొ బెంచు యామని రాగానె
కాకి బుద్ధి మారె కటువుగాను

ఆ॥వె॥ తనదు గొంతు విప్పి తగురీతి బాడెడు
కోకిలమ్మునాపి కాకిపాడె
తనదు ప్రజ్ఞకేమి తక్కువలేదని
మూగ బోవ పికము మ్రొద్దు బారి

ఆ॥వె॥ కావు కావు మనుచు కాకియే యఱచుచు
సంతసిల్లె నది వసంత వేళ
ఉచిత మెరుగనట్టి యున్మాది చెంతను
యుండ నేర్చు నెవడు యుర్విమీద?

ఆ॥వె॥ అధిక శక్తియుండి అప్రయోజకమబ్బి
పూర్ణ శుంఠ తోడ బోరలేక
నన్ను శరణు జొచ్చి నా చెంత నిది జేరె
ఏమి సేతునయ్య! ఏడ్చుచుంటి

ఆ॥వె॥ అట్టి వింతకెంత నాశ్చర్య పడుచును
ఆమె స్థితికి మనసు యార్ద్రమవగ
ఎవరు నీవటంచు యింతిని యడుగగా
'భరతమాత'ననియె భారముగను

ఆమె స్వగతంలో యిలా అనుకుంటున్నది.

కం॥ కాకులు యఱచుచు నుండగ
కొకిలములు గొంతుపూడి కూయకయున్నన్
వాకిటనుండి వసంతము (స్వతంత్రము)
నాకంబది యెట్లులగును నైచ్యము బెరుగన్

––ప్రభాకర్ విస్సావజ్ఝల, Woodside, NY

పికము = కోకిల; నాకము = స్వర్గము

ఆంధ్రజ్యోతి సచిత్రవార పత్రిక, న్యూజెర్సీ తెలుగు కళాసమితి, రాజ్యలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో 1,500 రూ. గెలుచుకొన్న (తృతీయబహుమతి) కథ

అర్థరాత్రి కావచ్చింది.

చెరువుకట్టమీది గుడి ముందర లైటు వెలుగు క్రీనీడలో శేషారెడ్డి జీపు కోసం కాపువేసి ఉన్న వ్యక్తి అసహనంగా కదిలాడు.

ఆ వ్యక్తి సైగ కోసం రోడ్డువెంట సుమారు ఫర్లాంగు దూరంలో కొండయ్య బాంబులతో సిద్ధంగా ఉన్నాడు. అతనికి కొంచెం ఎడంగా ఐదారుగురు బలిష్టులైన వ్యక్తులు కత్తులు, ఈటెలతో ఉన్నారు. వారికి ఇంకొంచెం దూరంలో పిస్టల్‌తో ప్రతాప్‌రెడ్డి. అందరూ ఎండిపోయిన చెరువులో కంపచెట్లు, పొదల్లో నక్కి, గుడిప్రక్క నుండి వచ్చే వాహనాలను గమనిస్తూ, తమ మనిషి సైగ కోసం నిరీక్షిస్తున్నారు.

ఈసారి ఎలాగైనా శేషారెడ్డిని మట్టుబెట్టకపోతే, తను శేషారెడ్డి చేతిలో చావడం ఖాయం అని పకడ్బందీగా పథకం వేశాడు ప్రతాప్‌రెడ్డి.

'ఏటిదరిమానికి ఎప్పుడూ చలనమే'. ఈ కొంపలో ఇరుక్కున్నప్పటి నుంచి పగ, ప్రతీకారం తప్ప వేరే ఆలోచనే లేదు. ఎక్కడికి పోవాలన్నా, పదిమంది మనుషులు వెంట ఉండాల్సిందే. ప్రత్యర్థి ఏ వైపు నుంచి ఎక్కడ దాడి చేస్తాడో తెలియదు. చచ్చేందుకుగాని, ఎదుటివాడిని చంపేందుకుగాని ఎప్పుడూ సంసిద్ధుడిగా ఉండాల్సిందే.

తన అన్న మోహనరెడ్డి హత్య జరిగినప్పుడు





ప్రతాపరెడ్డి కడపలో డిగ్రీ చదువుతూ ఉన్నాడు. హత్యకు కారణాలు ఎవరికి తోచింది వాళ్ళు చెప్పుకున్నారు.

ప్రభుత్వాసుపత్రి నుంచి శవాన్ని తీసుకుని ఊరికి వచ్చేటప్పటికి నివురుగప్పిన నిప్పులా ఉన్న ఊరు ఒక్కసారిగా భగ్గుమంది. మోహనరెడ్డి అనుచరవర్గమంతా శేషారెడ్డికి చెందిన ఆస్తులన్నింటినీ ధ్వంసం చేశారు. కనబడిన శేషారెడ్డి మనుషులందర్నీ చితకబాదారు.

మరునటి రోజు పోలీసోళ్ళు వచ్చి మోహనరెడ్డి మనుషులందర్నీ పోలీస్‌స్టేషన్‌కు తీసుకుపోయి లోపల వేశారు. శేషారెడ్డి ఎమ్మెల్యే ఇంట్లో తలదాచుకుని, ఊళ్ళోకి పోలీసోళ్ళని పంపాడని చెప్పుకున్నారు.

మోహనరెడ్డి హత్యలో మొదటి ముద్దాయి శేషారెడ్డిని వదిలి, మోహనరెడ్డి మనుషులను పోలీసులు దొమ్మికింద అరెస్టు చేసేటప్పటికి సానుభూతిపరులు ప్రతాపరెడ్డి దగ్గరకు వచ్చి రెచ్చగొట్టసాగారు. అందులో ముఖ్యమైనవాడు చెంచిరెడ్డి. చెంచిరెడ్డికి

శేషారెడ్డికి చాలా రోజుల నుంచి భూముల దగ్గర తకరారు ఉంది.

"ఊరు ఊరంతా గగ్గోలుగా ఉంటే నిమ్మకు నీరెత్తినట్టుండావు? మన మనుషులను శేషారెడ్డి అరెస్టు చేయిస్తే వాళ్ళను విడిపించుకురాకుండా ఆలోచిస్తున్నావు?" అన్నాడు ప్రతాపరెడ్డితో.

"వాళ్ళను నేనేమీ కొట్ట రమ్మని పంపలేదే?" ప్రతాపరెడ్డి మాట నోట్లో ఉండగానే 'కయ్'మన్నాడు వెంచిరెడ్డి. "ఎవరి కోసం చేశారు? మీ అన్నను చంపినా ఏం చేసుకోలేదంటే ఆ శేషారెడ్డి రెచ్చిపోయి నిన్ను మాత్రం బతకనిస్తాడా?

మనం కూడా తలకాయకు, తలకాయ తీస్తామని హెచ్చరించకుంటే అసలు వాడిలారావ కాలను అంటుంటుందా? ఈ పిరికి మాటలు నీకెట్లా అబ్బినాయిరా! చదువుకుంటాండావుగానీ, నీకు లోకజ్ఞానం లేదే? పద ఆ మాజీ ఎమ్మెల్యే దగ్గరికిపోయి కావాల్సిందేదో చూద్దాం!" అన్నాడు.

అంతేకాకుండా ప్రతాప్‌రెడ్డి వదినె "నా భర్తను చంపిన వాడి శవాన్ని చూడందే నేను ముండమొయ్యను" అని భీష్మ ప్రతిజ్ఞ చేసింది. ఆమెను చూసినప్పుడల్లా ప్రతాప్‌రెడ్డిలో రక్తం సలసలా కాగసాగింది.

ఆ పరిణామాల్తో ప్రతాప్‌రెడ్డి రంగంలోకి దిగక తప్పలేదు. ఓ రోజు కేసు సంబంధంగా కడపకు వచ్చి తిరిగి ఇంటికి పోయే దారిలో నలుగురు మనుషులు వెంబడించ సాగారు. తన వెంట ఉన్న కొండయ్య అన్న, ఇంకా ఇద్దరు మనుషులు తిరగబడి వాళ్ళను ఎదుర్కోబోతే కొండయ్య అన్నను చంపి ప్రతాప్‌రెడ్డి కోసం వెంటపడ్డారు. ప్రతాప్‌రెడ్డి తృటిలో తప్పించుకున్నాడు. అప్పటి నుంచి ప్రతాప్‌రెడ్డి ఎక్కడికి బయలుదేరినా వెంట మందీ మార్బలం ఆయుధాలతో ఉండాల్సిందే. కడుపు వస్తే కనక తప్పదు మరి.

శేషారెడ్డిని చంపాలనుకుని రెండుమార్లు ప్రయత్నించాడు ప్రతాప్‌రెడ్డి. అయితే అతని అనుచరులు పదిమంది దాకా చచ్చారుగానీ శేషారెడ్డి దొరక్కుండా తప్పించుకున్నాడు. ఈ మధ్యలో ప్రతాప్‌రెడ్డి అనుచరులను ఐదుగురిని శేషారెడ్డి మనుషులు పొట్టన పెట్టుకున్నారు. ఊరు ఊరంతా రెండు వర్గాలుగా చీలిపోయింది. చిన్న తగవు జరిగినా ఇరువర్గాలు బాంబులు, కత్తులతో దాడి చేసుకోవడం జరుగుతూ ఉంది.

** ** ** **

రెండు గంటలు అయింది. శేషారెడ్డి జీపు రాదలేదు. ప్రతాప్‌రెడ్డి కూర్చున్న చోటు నుంచి లేచి కొండయ్య దగ్గరికి వచ్చాడు. "ఏరా కొండయ్యా! ఆ రత్తయ్యగాడు మనకు పూర్తిగా లొంగినట్టేనా?" అన్నాడు ప్రతాప్‌రెడ్డి. రత్తయ్య శేషారెడ్డి ముఖ్య అనుచరుడు. అతడికి డబ్బు ఆశ చూపి, కొండయ్యకు రత్తయ్యతో ఉన్న పాత బంధుత్వం ద్వారా బెదిరించి లొంగదీసుకున్నారు.

అతడే ఇప్పుడు శేషారెడ్డి గురించి వార్త పంపింది.

"ఆ! లేదయ్యా, వాడిమీద అనుమానం వద్దు. భార్యాబిడ్డల మీద ప్రమాణం చేసి డబ్బు అందుకున్నాడు. పొరపాటు జరిగితే ప్రాణం తీస్తానని చెప్పొచ్చానయ్యా!" అన్నాడు కొండయ్య.

"సరే! జాగ్రత్త!" అని ప్రతాప్‌రెడ్డి తిరిగి తన చోటుకు బయలుదేరి కొంచెం... కొంచెం... జంకాడు" తను రత్తయ్యను లోబరుచుకున్నట్టుగా– కొండయ్యను శేషారెడ్డి లోబరుచుకోలేదు గదా!" క్షణం సేపు ప్రతాప్‌రెడ్డి వణికాడు. తిరిగి సర్దుకున్నాడు. నిండా మునిగిన తర్వాత చలికేడ్చి ఏమి ప్రయోజనం?

ప్రతాప్‌రెడ్డి ఆలోచన నుండి బయటపడక ముందే, కొండయ్య గట్టిగా కేకవేసి చేతిలో బాంబులతో రోడ్డెక్కాడు. గుడి దగ్గర మనిషి తువ్వాలు విసురుతూనే ఉన్నాడు. ఈ లోపుగా దాక్కొని ఉన్న మిగతా మనుషులు ఆయుధాలతో రోడ్డెక్కి జీపుకెదురుగా నడవ సాగారు. ప్రతాప్‌రెడ్డి పరుగు పరుగున పిస్టల్‌తో రోడ్డెక్కబోతున్నాడు.



అప్పుడు పేలినాయి ఐదారు బాంబులు. బాంబుల శబ్దం నిల్చిపోకముందే శేషారెడ్డి జీపు పల్టీలు కొట్టుకుంటూ వచ్చి నలభై యాభై అడుగుల కిందకు చెరువులో పడిపోయింది.

"శభాష్! ఎంత ధైర్యంగా నిలబడి బాంబులు విసిరినావన్నా! చావు తెగింపు చేసినావే" కొండయ్య వెంట ఉన్న మనుషులు కొండయ్యను మెచ్చుకుంటున్నారు. కొండయ్య గంభీరంగా నిలబడిపోయి తేరుకుని "ముందు చెర్లోకి దిగి అందులో శేషారెడ్డి ఉన్నాడో లేడో చూద్దాం పదా!" అన్ని టార్చిలైట్ వేసుకుంటూ కిందికి దిగి శేషారెడ్డి కోసం వెదక సాగారు.

శేషారెడ్డి అనుచరులు ఆరేడుమంది చెల్లాచెదురుగా పడిపోయి ఉన్నారు. తలలు పగిలి, కాళ్ళు, చేతులు విరిగిపోయి రక్తం ఓడ్చుకుంటూ మూలుగుతున్నారు. కానీ ఎంత వెతికినా శేషారెడ్డి ఆ కంపచెట్ల మధ్య కన్పించలా.

కొండయ్య, తదితరులంతా ఇంకా వెతుకుతూనే ఉన్నారు. ప్రతాప్‌రెడ్డి దూరంగా వచ్చి నిలబడి ఆలోచనలో పడ్డాడు. "శేషారెడ్డి తప్పించుకున్నట్లేనా? అసలు జీపులో లేడా?" ప్రతాప్‌రెడ్డికి ముచ్చెమటలు పోస్తున్నాయి. అయినా చుట్టుపక్కల ఆశకొద్దీ వెతుకుతున్నాడు.

రోడ్డుమీద ఓ లారీ మలుపు తిరుగుతుండగా చెరువులో కాంతి పడింది. ఆ వెలుగులో ఓ తెల్లని గుడ్డ జరుగుతున్నట్టుగా గమనించి ఒక్కసారిగా పరిగెత్తి చూశాడు. శేషారెడ్డి కాళ్ళు విరిగి చేతులతో పాక్కుంటూ పోతున్నాడు.

ప్రతాప్‌రెడ్డి పరుగెత్తి రావడం గమనించి "ఆ! ఓ! ప్రతాప్! నన్ను చంపమాకు" అంటూ ఏడ్వడం ప్రారంభించాడు శేషారెడ్డి. "మా అన్నను చంపినప్పుడేమైందిరా" అంటూ ప్రతాప్‌రెడ్డి, శేషారెడ్డి తలమీద తన్నాడు బలంగా.

శేషారెడ్డి భయంతో బిగదీసుకుపోయి, గడగడా వణికిపోసాగాడు. "నేను... నేను చంపలా. ఆ ఎమ్మెల్యే చేయించాడు, నేను వద్దన్నా వినలా" దైన్యంతో అంటున్నాడని ప్రతాప్‌రెడ్డికి అర్థమైంది. "సరే చంపు. మీ అన్న ఒక్కసారిగా చచ్చాడు. నేను రోజూ చస్తున్నా. ఈ బతుక్కంటే చావడమే మేలు." శేషారెడ్డిని వదిలేసి 'పోదామా' అని ప్రతాప్‌రెడ్డి క్షణంసేపు ఆలోచించాడు.

ఇంతలో కొండయ్య, మిగతావాళ్ళు దగ్గరికి వచ్చారు– "అయ్యా! వీడ్నింకా చంపలేదే! నర్సయ్య కత్తి" అని కొండయ్య కత్తి లాక్కొని శేషారెడ్డి మెడమీద వేశాడు. శేషారెడ్డి తల ఎగిరి దూరంగా పడింది. ప్రతాప్‌రెడ్డి గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు. అంతా కలగా ఉంది అతడికి.

"అయ్యా!" కొండయ్య పిలుపునకు తలెత్తాడు ప్రతాప్‌రెడ్డి. "ఒక పని అయిపోయిందయ్యా!" కొండయ్యకేదో దెయ్యం పట్టినట్టుగా మాట్లాడుతున్నాడు.

"ఇక పదరా! పరుగెత్తి పోదాం తెల్లవారొస్తోంది" అన్నాడు ప్రతాప్‌రెడ్డి.

అదిగో అప్పుడు నవ్వాడు కొండయ్య గుండెలు పగిలిపోయేటట్టు, చెరువంతా ప్రతిధ్వనించేటట్టుగా "మీరు కూడా చచ్చిపోతే మేము పరుగెత్తి పోతామయ్యా!" అన్నాడు. ప్రతాప్‌రెడ్డి ఒళ్ళు గగుర్పొడిచింది.

"ఏందిరా పేలుతున్నావు. ఇన్ని రోజులలు నావెంట ఉండి, నా ఉప్పు-పులుసు తిని" ప్రతాప్‌రెడ్డిని అడ్డుకున్నాడు కొండయ్య.

"అన్నవయ్యా! నీ ఉప్పు-పులుసు నా కోసం తినలేదయ్యా! నిన్ను కాపాడేందుకు తిన్నానయ్యా. అందుకే మా నాయన, అన్న ఇద్దరూ నీ కోసమే చచ్చారయ్యా! శేషారెడ్డి కొడుకు నిన్ను వదిలిపెట్టడయ్యా! నీ కోసం వేటాడతాడు. నిన్ను చంపుతాడు. ఆ లోపల మమ్మల్ని కూడా చంపుతాయ్యా! అందుకేనయ్యా నువ్విప్పుడు చచ్చిపోతే మేము బతికిపోతామయ్యా" కొండయ్య మాటలు చూస్తే తనను వదిలేస్తాడని అన్పించలా ప్రతాప్‌రెడ్డికి. అందుకే వెంటనే పిస్టల్ కోసం తడుముకున్నాడు.

ఆయితే అప్పటికే ఆలస్యమై పోయింది.

# అష్టమంలోని అంతరార్థం

–జననీ కృష్ణ, Holmdel, NJ

శ్రీకృష్ణ జన్మాష్టమి మొన్ననే వచ్చింది. అది ఆది మధ్యాంత రహితుడైన శ్రీమహావిష్ణువు అష్టమి రోజున అష్టమ గర్భంలో అష్టమావతారంగా ఆవిర్భవించి అష్ట మహిషులను చేపట్టినాడు. అష్టాదశ పురాణములలో రాసిన విజ్ఞానమును అష్టాదశాధ్యాయాలలో వివరించిన గీతా శ్లోకముల సంఖ్య 701. వెరసి 7+1=8. అష్టాక్షరి మంత్ర స్వరూపుడైన శ్రీమన్నారాయణుడు కళత్రంగా వరించిన శ్రీదేవి కూడా అష్టలక్ష్మి స్వరూపం. ఆమె నివాసం అష్టదళ పద్మం – ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, గజలక్ష్మి, వీరలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్మి, మహాలక్ష్మి. అంటే గీతా స్వరూపుడైన ఆ భగవానుడు కోరుకున్న సంఖ్య – అష్టమం.

మహిషాసుర యుద్ధంలో జగన్మాతకూడ దుర్గాష్టమి రోజున భీకరంగా విజృంభించింది. క్షీరసాగర మథనంలో విషం అమృతం కాకుండా మరో ఎనిమిది మహత్తర శక్తులు ఉద్భవించినవి – లక్ష్మీదేవి, చంద్రుడు, ధన్వంతరి, ఐరావతం, కౌస్తుభమణి, ఉచ్చైశ్రవం, కామధేనువు, కల్పతరువు. బ్రహ్మ సృష్టిలో అష్ట వసువులున్నారు. అందులో ఆఖరివాడే గాంగేయుడైన భీష్ముడు. శివరూపములు ఎనిమిది – ఉగ్ర, రుద్ర, భీమ, భీకర, శర్వ, ఈశాన, మహత, పశుపతి. అందుకే 'ఓం'కారనాథుని అష్టమూర్తి అంటారు. అష్టమూర్తులు – పంచభూతములు, సూర్య చంద్రులు, పురుషుడు. అలాగే అష్ట గజపతులు కూడ వున్నారు.

గర్భాష్టకములు తీరకముందే బ్రహ్మోపదేశం చేయాలంటారు. గాయత్రి మంత్రమునకు 3 పాదములు. ప్రతి పాదమునకు ఎనిమిది అక్షరములు. పూజావిధానంలో సంకల్ప సమయంలో కలశపూజకు ఎనిమిది నదీ జలాలను ఆవాహన చేస్తారు – గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతీ నర్మదా సింధు కావేరి జలస్మిన్ సన్నిధం కురు. ఉత్తర రామాయణంలో కలిపి రామాయణ కావ్యానికి ఎనిమిది కాండలు. భూగోళమునకు దిక్కులు ఎనిమిది. దానికి అష్ట దిక్పాలకులు నేతలు. యాగాది క్రతువులలో అష్ట పాత్రములలో ఆహుతు చేస్తారు. వేదకాలములో అష్టవిధ వివాహములు ఆచరణలో వుండినవి – బ్రాహ్మ్యము, దైవము, ఆర్షము, ప్రాజాపత్యము, ఆసరము, గాంధర్వము, రాక్షసము, పైశాచము.

అష్టనాగములు – వాసుకి, అనంతుడు, తక్షకుడు, కర్కోటకుడు, కుళికుడు, పద్ముడు, శంభుపాలుడు, మహాపద్ముడు.

అష్టాంగ యోగములు – యమము, నియమము, ప్రాణయామ, ప్రత్యాహారం, ధ్యానం, ధారణం, మననం, సమాధి.

క్షీరసాగరం మొదలు లవణసాగరం వరకూ వున్న సప్త మహా సముద్రములతోపాటు ఎనిమిదవదైన సంసారమనే యీ మహా సాగరాన్ని దాట గలిగినవారే జీవన్ముక్తలవుతారు.

ఆగస్టు... ఎనిమిదవ నెలలోనే వస్తుంది శ్రావణమాసం – నోములకు ప్రశస్తం.

యిదంతా పౌరాణికం:

ఐతిహాసంగా చూస్తే శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానములో అష్టదిగ్గజములనే మహా కవులున్నారు. కావ్య శాస్త్ర ప్రకారం, ప్రబంధ మహాకావ్యంగా పరిగణింప పడాలంటే కనీసం ఎనిమిది స్కందములు వుండాలి. ప్రబంధాలలో అష్ట నాయికలు వున్నారు. – అభిసారిక, కలహాంతరిక, విప్రలంభ, వాసక సజ్జిక, స్వాధీన, భర్తృక, విరహోత్క, ఖండిత, ప్రోషిత భర్తృక. ఉత్తమ నాయకుని లక్షణములు ఎనిమిది – ఉదారత, వితరణ, ఉజ్జ్వలత, విద్య, విక్రమం, నేర్పు, విజ్ఞత, విజ్ఞానం. పూర్వం రాణి వాసపు స్త్రీలు అష్టప్రాకారముల లోపున సుభద్రముగా అష్ట (యిష్ట) సఖులతో ఆనందించేవారు.

అష్టపదులలో ప్రతి పద్యానికి ఎనిమిది పాదాలు.

అష్టైశ్వర్యములు – అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకార్యము, ఈశత్వము, వశిత్వము.

అష్ట కష్టములు – దేశాంతర గమనము, కళత్ర వియోగము, ఎంగిలి తినడము, శత్రు స్నేహము, పరాన్న భోజనం, అప్రతిష్ఠ, దారిద్ర్యము, కష్టకాలమున బంధు దర్శనము. అష్టమ స్థానంలో శని వుంటే అరిష్టము. అపవాదులు తప్పవు. ప్రార్థనా శ్లోకములలో అష్టకాలు అనేకంగా జనరంజకములైనాయి.

లౌకికంగా ఆలోచిస్తే అమెరికా వచ్చి అష్ట భాగ్యములు సంపాదించిన వారున్నారు. అష్ట దరిద్రములను భవించిన వారున్నారు.

అష్ట భోగములు (pleasures) – స్త్రీలు, గృహము, తల్పము, ఆభరణములు, వస్త్రము, తాంబూలము, విందు భోజనము, గంధము

అష్టమదములు (pride) - స్త్రీ, సంతానం, విద్య, రూపం, కులం, అర్థం, ఉద్యోగం, యౌవనం.

జీవితంలో చేసిన పాపపుణ్యములను మనమే అనుభవించినా కూడబెట్టిన సంపాదనను వినియోగపరిచేందుకు అష్ట సామ్యములు వున్నాయి – దాన, వినిమయ, విక్రమ, జల, తరు (land), పాషాణ (building), నిధి, నిక్షేపములు.

అష్టావధానములు నేటి వనితలు రోజూ చేస్తూనే వున్నారు – గృహిణి, తల్లి, భార్య, సంసారం, చదువు, ఉద్యోగం, వ్యవహారం, సంఘ సేవ, కళాసేవ. అష్టోత్తర శతనామాలు తరచూ మావారు నామీద ప్రయోగిస్తూనే వుంటారు.

పంచెకు ఎనిమిది మూరలు. గణిత శాస్త్రంలో అష్టకోణి (octagon). అష్టపాదము – సాలెపురుగు, octapus. మైలుకు ఎనిమిది ఫర్లాంగులు. మణుగుకు ఎనిమిది వీశెలు. శేరుకు ఎనిమిది నవటాకులు. ఎనిమిది అణాలు – అర్థ రూపాయ. అన్నింటికన్నా ముఖ్యం భారత స్వాతంత్ర్య దినం ఆగస్టు (8) నెలలో వస్తుంది. యివన్నీ వ్రాసి నా చేయి అష్ట వంకరలు పోతూంది. మరి పంచాంగం ప్రకారం సుముహూర్తమునకు 'అష్టమంటే' ఎందుకయిష్టం?

---

## Eagle

See how he flyes
with his colorful
wings in the sky he
soars past all the
other animals below with
a flap of his wing
he goes through
all the clouds
he is the fastest
of them all look
how he turns with a turn
of his tail before you
know it he will
be near you with
a fish in his claw

--SagaRika Koka
Coney Island, NY

Panasonic Littmann™ SHARP CROSS®

Nintendo® SONY Moulinex aiwa SEIKO

PARKER CITIZEN CASIO Canon PRESTO®

AMPLE FREE PARKING

# BUY RITE ELECTRONICS

WE SHIP DAILY NATIONWIDE FOR MAIL ORDERS

*Your Favorite 110V/220V Electronics Store Serving the Community Since 1989*

**WE WILL MATCH OR BEAT ANY ADVERTISED PRICES ON 220V APPLIANCES**

**Call India 59¢/minute 24 Hrs. 7 Days A Week NO SWITCHING REQUIRED**

Panasonic NTSC 4 Head VCR
36 Exp. Film (Kodak)
Sony HF 90 (Box of 10)
T-120 VDS Video Cassettes
Audio Head Cleaner
Video Head Cleaner
Japanese Watch (QTZ)
Hand Held Games
Citizen Mens & Ladies Qtz Watch
Battery Charger 110V/220V
Wet N Dry Grinder 110V/220V
Rechargeable Flashlight 220V
Solar Calculator
Panasonic Speaker Phone
Cordless Phone (Special)
Panasonic VCP PAL
Multi System TV: 21" wiremote
VCR Multisystem Panasonic
35 mm Autofocus Camera
Casio Digital Diary
PAL Camcorders
Indian CDs: Hindi, Punjabi, South Indian, Carnatic
Blood Pressure Monitor Digital
Blood Pressure Monitor Manual
Littman Stethescope
Thermometers Digital (Japanese)
Curling Iron 110V/220V
Binoculars

Citizen Walkman Auto Reverse
Pre-Rec Audio Casss. Large Selec.
Sony AM/FM Cassettes Walkman
Hair Dryer Folding 110V/220V
Clock Radio 110/220V
Charlie/Intimate Spray
Paring Knives
Egg Beater
Potato Peeler
Assorted Perfumes
AM/FM/SW Cassette Recorder 110V/220V
Food Chopper
Hamilton Beach Food Processor 220V
Hamilton Beach 5 Speed Mixer 220V
Hand Blender 220V
Black & Decker Steam Iron 220V
Coffee Grinder
2 Slice Toaster 220V
4 Slice Toater 220V
Toaster/Oven 220V
Osterizer 10 Speed Blade
Popcorn Maker 220V
Ice Cream Maker 220V
5 Cups Rice Cooker 110V/220V (name brand)
Blender/Food Processor Comb.
Sandwich Maker 220V
Duralex Unbreakable Glass
Cross & Parker Pens
Soft Luggage

Tortilla Maker
Roti maker 220V
Expandable Bag (Carry On)
Delsey Hard Case Luggage
Camcorder Carrying Case
Car Radio Cassette Player
Microwave Ovens (220V)
Playing Cards
Asstd. Wall Clock
Casio Data Cal. 50 Telememo
Casio Organs
AM Radio
Name Brand Jeans
Rayban Sunglasses (large variety)
Heating Pads 220V
Coffee Maker 220V
Vacuum Cleaner 220V
CD Player 220V
Atra/Trac II Blades
Gas Lighter
Nintendo 220V PAL
19" Toshiba TV NTSC
27" SONY TV NTSC
220V Emergency Lantern
Azan Alarm Clock
Breadmaker 220V
Brand name Fax 110/220V
Nivea Big Jumbo Size
Electric Kettle

We Sell Low Priced Domestic International Pre-Paid Calling Cards

We thank you for your continued patronage

WE ALSO CARRY LARGE SELECTION OF MUSIC, AUDIO CASSETTES & CDs IN HINDI, CARNATIC, TAMIL, TELEGU, CLASSICAL GHAZALS, DEVOTIONAL & MORE

Carrom Boards Now In Stock

**Authorized Agents For**
•Sumeet Asia Kitchen Machine •Sumeet Domestic Plus
•VIGO Money Transfer Home Delivery to Any Town in India
**BEST EXCHANGE RATES • SAFE • LEGAL • FAST**

**WE DO WORLDWIDE SUPER DIGITAL CONVERSION VHSC-8MM-VHS**

**Parkway Plaza, 1530B Oak Tree Road., Iselin, NJ 08830**
**Tel: (908) 548 9462 • Fax (908) 906 9387**

Oster® American Tourister Samsonite® TDK. GLUCOMETER ENCORE® DIABETES CARE SYSTEM LIFESCAN


1196/1097

### Telugu Jyothi's 20 Questions of the Month

**--SagaRika Koka** , Coney Island, NY

1. Name the type of bird whose bill can hold more than its belly can?
2. Wooly mammoths lived in the cold. What part of their body was much smaller than the elephant?
3. Polar bears cover a part of their body with a paw so that they cannot be seen as easily while hunting. Name the part?
4. What type of fish glide over water for distances up to 1,000 feet?
5. True or false: You can be stung by a dead jellyfish.
6. What dark spider earned its name by killing its mate?
7. Are polar bears faster swimmers or runners?
8. What land mammal has skin that can weigh up to 2,000 pounds?
9. True or false: Birds are the only mammals that can fly?
10. The male of this insect ends up as dinner for the female after mating. Name that insect?
11. The heaviest snake is the South American Anaconda. How big can it get?
12. How many eyes does bee have?
13. Which draws blood the female or a male mosquito?
14. What sea dweller can turn its stomach inside out?
15. Do peacocks lay eggs?
16. How much body weight does a bear typically lose during hibernation?
17. In what part of the body can you find the smallest bones?
18. How many knees does an elephant have on one leg?
19. What California gorge holds the record for the most cosecutive days with tempareture higher than 120 F?
20. What insect's shape has not changed for 350 million years?

(Answers on page 38)

****************************************************************************

# FOOD FOR THOUGHT

**- Murty Bhavaraju, Parsippany, NJ**

Recently an executive of an organization got very upset as I could not attend an event arranged by him. I asked for his preference between two reasons I could offer: one was that I had a conflict (which was not completely accurate); the other was that I had to attend to a higher priority task (which was the truth.) The executive said that it better be the first reason as he could not think his event to be of lower priority than any other.

I started analyzing our lives in the modern times. We constantly complain that we are busy. I cannot see how one can be more busy than the other. All of us have the same 24 hours per day and 7 days per week. We fill this time doing something or other -- eating, sleeping, playing, reading, watching TV, visiting friends, praying, doing community work, etc.. I came to a conclusion that there is no such thing as *no time* to do a job. It is a matter of *priority* we give to different jobs. Whether we like it or not, our priorities depend on the customer. If the customer is my boss at the office I tend to give very high priority and I may even bring work home to complete it. There can be many examples:

Some prefer a small gathering with people who can converse well and stimulate their minds, and some like large, noisy parties with the primary focus on eating and drinking. Some watch TV for three hours and read for half-hour, and some the other way around. Some do their office work at home, and some do their personal work at the office. Some pray regularly and ignore any community work, and some get very much involved in the community and pray little. Some sleep a lot, and some sacrifice sleep to achieve more in life. My wife says I only attend to emergency repairs at home and never get to normal maintenance.

I think I gave enough examples of how interests and priorities vary. It is time to quit and get busy with the preparation of October issue of Telugu Jyothi which is the priority of this week. I know you would get upset if it gets delayed because you have set a high priority to read Telugu Jyothi each month!

****************************************************************************

### TFAS Constitution and By-Laws

Some members asked questions on TFAS trustee nomination process for 1998-1999 as the term of the current Board of Trustees ends this year. We included the *TFAS Constitution and By-Laws* on pages 33 - 35 for your information. Please contact the TFAS trustees if you have questions. - MPB

****************************************************************************

# బళ్లా – ఓడలు – వాటి జన్యులు

– ఎం.ఎస్. ప్రకాశరావు, Morganville, NJ

గాంధీబార్ అండ్ రెస్టారెంట్. తాటికాయంత అక్షరాలు అతన్ని వెక్కిరిస్తూ కనపడ్డాయి. ఛళ్ళున కొరడాదెబ్బతిన్నవాడిలా నిలబడిపోయాడతను. గాంధీ పేరుతో బార్ వెలిసిందనికాదు అతని బాధ. ఒకప్పుడు తానెంతో పవిత్రంగా చూసుకున్న ఆ యింట్లో బార్‌వచ్చిందంటే నమ్మలేకపోయాడు డాక్టర్ అప్పుడు. కెనడానించి వచ్చాడు యిరవై అయిదు సంవత్సరాల తర్వాత. ఆ యింటిని, ఆయింటిలోని మనుష్యులను పునర్దర్శించుకోవడానికి. అతను కెనడాలో జన్యుల (జీన్స్) పైన పరిశోధనలు చేస్తూ ఆ రంగంలో కొద్దోగొప్పో పేరు తెచ్చుకొన్నాడు. ముఖ్యంగా మనము మాట్లడేభాషలు, అంటే తెలుగు, హిందీ, ఇంగ్లీషు, జర్మన్ యిత్యాది భాషలు, ఆయా వ్యక్తులయొక్క అసలయిన మాతృభాషలు కావనీ, అసలు మాతృభాష వారివారి జన్యులపై ఆధారపడివుంటుందన్న థీరీపైన అతను చేసిన పరిశోధనలు చాలా మెప్పును పొందాయి. ఈ జన్యులు కారణంగానే తమకి అపరిచయమైనప్పటికీ, తమది కాని యితర భాషలపై ఆత్మీయత ఏర్పడి ఆ భాషంటే ఉత్సాహం చూపిస్తారని అతని పరిశోధనా సారాంశం. దానికి తానే నిదర్శనమని అతను నమ్మాడు.

అప్పుడు తన తొమ్మిదవయేట మొదటిసారి పాళెం వచ్చాడు. అతని తండ్రి బొంబాయిలో ఏదో టెక్స్టైల్ మిల్లులో పనిచేసేవాడు. బొంబాయిలో ఏడాదికి పైగా జరిగిన బట్టలమిల్లుల సమ్మె, లాకౌట్లమూలంగా అతని వుద్యోగంపోయి, కొడుకుని పాళెంలోని తాతయ్య, అమ్మమ్మల దగ్గరికి పంపించాడు. అప్పటి తాత పాళెంలో వ్యవసాయకూలీ. పాళెం చిన్న పల్లెటూరు. ప్రక్కన వున్న గ్రామంలోని ప్రాథమిక స్కూలులో అతన్ని పడేశారు. అక్కడ అతని పరిచయమయ్యాడు వెంకటేశ్వర్లు.

"ఒరేయ్! ఆ యంకటేసర్లు యింటికిమాత్రం యెళ్ళమాక. ఆళ్ళనాన్న శివయ్యశాస్తుర్లు అగ్గిలాంటోడు" అని అంటూవుండేవాడు తాతనారయ్య. తాతయ్యమాటలకతనిలో కుతూహలాన్ని రెకెత్తించాయి. ఒకరోజున ఎందుకో వెంకటేశ్వర్లు బడికి రాలేదు. ఆ వంక పెట్టుగుని అక్కడికి వెళ్ళాడు.అది అంత పెద్ద యిల్లేమీకాదు. ఇంటచుట్టూ ఆవరణలో రకరకాల పూలమొక్కలూ, అరటి చెట్లూ ఉన్నాయి. ఇంటిచుట్టూ కంచె, దానిని అల్లుకుని పెరిగిన కాకరపాదు. ఇంటిముందు అరుగు. దానిమీద పదో, పదహేనో పిల్లలు, అంతా యించుమించు తన వయస్సు వాళ్ళే తనకి అర్థంకాని భాషలో ఏదో అధ్యయనంచేస్తున్నారు. అదివింటూవుంటే అతనికేదో ప్రాణం లేచివచ్చినట్లయింది. అలాగే నిలబడి ఆనందంగా విన్నాడు "అవును, నువ్వెందుకు వాళ్ళతోబాటు నేర్చుకోవడంలేదు" అని మర్నాడు వెంకటేశ్వర్లుని అడిగాడు. "మా నాన్న నాకు నేర్పరు" అని ముభావంగా సమాధానమిచ్చాడు వెంకటేశ్వర్లు. తరచితరచి అడిగాడు దానికి కారణమేమిటని "ఎందుకా? మానాన్న వట్టిఛాందసుడు కాబట్టి. నాకు కొన్ని ఒత్తక్షరాలు సరిగ్గా పలకవుకదా? అందుచేతనే వేదాధ్యయనం చేయడానికి నేను పనికిరానుట అని ఆయన వాదన."

అప్పుడికి తనూ శివయ్యశాస్త్రిగారి దగ్గర వేదాధ్యయనం చేయాలనే తపన పుట్టింది. బలీయమైన యీకోరిక అతన్ని రోజూ వెంకటేశ్వర్లు యింటికి లాక్కెళ్ళేది. వాళ్ళు చదివే శ్లోకాలు కొన్ని తనకి వచ్చాయి, అర్థం తెలియకపోయినా. అయితే అప్పుడిలో చిన్నప్పటినుండి ఒకవిధమయిన పట్టుదల , దానికితోడు కొద్ది దుడుకుతనం కూడా ఉండేది. అతన్నెప్పుడూ దుడుకుసన్నాసీ అని పిలిచేది అమ్మమ్మ. ఆ దుడుకుతనంతోటే అతను శివయ్యశాస్త్రిగారి ముందు చేతులు కట్టుకుని నించుని, "బాబుగారూ, నన్నూ మీ బడిలో చేరనివ్వండి" అని ప్రార్థనాపూర్వకంగా అడిగేడు. వాడి ధైర్యానికి ఆయన ఆశ్చర్యపోయాడు. " అది జరిగేపని కాదురా అబ్బాయి." ఆయన సమాధానంలో కోపం లేదు. "ఎందుచేత అయ్యగారూ? నాకు వత్తులన్నీ పలుకుతాయి" అమాయకంగా అని సహనావవతు అనే శ్లోకాన్ని గడగడా చదివేశాడు. తను ఇతరులకు నేర్పుతూవుంటే విని వుచ్చారణదోషంలేకుండా వాడు చదవటం చూసి ఆయన చకితుడయ్యాడు. వాడిమీద జాలి కలిగింది. అయితే వాడికి చేర్చుకుంటే వచ్చే సమస్యలు ఆయనకి తెలుసు. కాని అప్పుడిని చూస్తే కుశాగ్రబుద్ధి, ఏకసంథాగ్రాహిలాగ కనిపిస్తున్నాడు ఆయన క్షణకాలం తటపటాయించి అన్నారు. "సరే అయితే వచ్చే ఆదివారం మంచిరోజు. ఆవేళ తెల్లవారగట్ల నాలుగు గంటలకల్లా నా పాఠశాలకి రా. చెరువులో స్నానంచేసి తడిపంచతో సరాసరి రావాలి సుమా" అన్నారు.

అప్పుడికి ఏనుగెక్కినంత ఆనందమయింది. ఆయనంత సులభంగా తన ప్రార్థన మన్నిస్తారనుకోలేదు. అయితే మాఘమాసపు చలిలో తెల్లవారగట్ల చెరువులో స్నానంచేసి తడిబట్టలతో ఆయనింటికి రావడమెంత క్లిష్టమయిన కార్యమో చెరువులోకి దిగాక తెలిసిందతనికి. తడిపంచ కట్టుకుని పైనవొంటిని కప్పుగోకుండా గజగజవణుకుతూ, అది పైకి కనబడనీయకుండా పళ్ళు బిగించి ఆయన యింటిముందు నిలుచున్నాడు. సూర్యోదయమయింది. మిగతా పిల్లలంతా వచ్చేశారు. లోపల పాఠాలు ప్రారంభమైనాయి. తనకి పిలుపురాలేదు. ఆయన మరచిపోయారేమో, తనే లోపలికి వెళుదామనుకున్నాడు. కానీ గురువుగారి అనుమతి ఇవ్వనిదే తాను లోపలికి పోగూడదు అనిపించిందతని పసిమనస్సుకు. అయితే నిస్పృహ చెందలేదు. మరునాడు, ఆ మరునాడు, ఆ మరునాడు అలా వారం రోజులు వెడుతూనే ఉన్నాడు. తండ్రి ఈ విధంగా ఎందుకు చేస్తున్నాడో అర్థం కాలేదు వెంకటేశ్వర్లుకి కూడా. చివరికి మాఘపూర్ణిమ వచ్చింది. పుచ్చపువ్వులాంటి వెన్నెలలో గజగజలాడించే చలిలో యథాప్రకారం శివయ్యశాస్త్రిగారింటిముందు హాజరయ్యాడు అప్పడు. అక్కడ తనకోసమే నిరీక్షిస్తున్నట్లు గేటుముందు తడిబట్టలు కట్టుగుని నిలబడివున్నారు శాస్త్రిగారు.

"ఏరా చలి వేస్తోందా?" అని అడిగారు.

"ఇప్పుడు లేదు అయ్యగారూ, అలవాటయిపోయింది." అని ఉత్తరమిచ్చాడు అప్పడు.

"వేదాధ్యయనమంటే ఆడుతూపాడుతూ చదివే చదువుకాదు. దానికి బోలెడు నిష్ఠ, ఏకాగ్రత, పట్టుదల కావాలి. అందుకే నీకీ పరీక్ష పెట్టాను. రా లోపలికి" అంటూ లోనికి తీసుగొని వెళ్ళారు. ఆ తరువాత మిగతా పిల్లలతో కాకుండా విడిగా సాయంకాలం నేర్పేవారు. అలా ఎందుకుచేసేవారో తనకర్థమయేదికాదు.

అసలు తనకు వేదాధ్యయనం చేయాలనే కోరిక ఎందుకు కలిగిందో, దానికి ప్రేరణయేమిటో అతనికప్పటికర్థంకాలేదు. వాడి పూర్వజన్మసువాసనాల ఫలమిది అంటూండేవారు గురువుగారు. కాని, యీ సువాసనలని క్రొత్తవెలుగులో చూడప్రయత్నిస్తున్నాడు తను. అసలు ఈ వాసనలు, పురాకృతకర్మ అని చెప్పబడే సిద్ధాంతాలకీ, ఆయావ్యక్తుల జన్యులకన వుండవచ్చని అతని అభిప్రాయం. ఒకవేళ మన పూర్వీకులు దానిని చూచాయగా అర్థంచేసుగుని, కర్మ అని వాసనలు అనీ కోడ్ పదాలను వాడి, వాటిని భేదించి అర్థంచేసుకోవలసిన బాధ్యత మనకి వదిలేశారా? ఒకే కుటుంబంలో పుట్టిన వాళ్ళయినా జన్యులలో తేడా ఫలితంగా, నడవడి, తెలివితేటలు మొదలైనవాటిలో బేధం వుంటుంది. దాన్నే మనం పురాకృతకర్మ అంటున్నామా? లేకపోతే మహాపండితుడైన శివయ్యశాస్త్రిగారి కొడుకయినా, వెంకటేశ్వర్లు ఆ విద్యని నేర్చుగోలేకపోవడం సరికదా, ఆవిద్యని తృణీకారభావంతో చూసేవాడు. అటువంటిది నికృష్టవాతావరణంలో పుట్టిన తాను నేర్చుకోగలిగాడు. కేవలం చదవడం

వ్రాయడమేగాక, వాటిని గూఢార్థాలను విశ్లేషించి చెప్పేవారు శాస్త్రిగారు. తద్వారా తనకి ప్రతిదానిని విశ్లేషించి పరిశీలించే శక్తి అలవడింది. అది అతని భావిజీవితంలో చాలా వుపయోగపడింది.

ఆవిధంగా అక్కడ నిలుచుని గతాన్ని నెమరువేస్తున్న అప్పుడు, "అక్కడే నిలుచుండిపోయారేం? లోపలికి రండి సార్" అని మాసిపోయిన తెల్లయూనిఫారమ్ వేసుగున్న వెయిటర్ పిలవడంతో వర్తమానంలోకి వచ్చాడు. వెయిటర్‌ని చూసి, "అవునూ, ఇది శివయ్యశాస్త్రిగారిల్లేనా?" అనడిగాడు.

"అది నాకు తెలియదుసార్, ఇక్కడ బార్‌లో నేను పదేళ్ళనుండి పనిచేస్తున్నా!" అన్నాడు వెయిటర్. అప్పుడు అతనన్నుసరించి లోపలికి వెళ్ళాడు. పూలమొక్కలూ, అరటిచెట్లూ ఏమీలేవు. అసలు పాళెం ఊరే మారిపోయింది. ఇళ్ళు చాలా వచ్చేశాయి. జనం చాలా మందయిపోయారు. తానే పొరబడి వేరే యింటికి వచ్చానేమోనని అనుమానించేడు. హఠాత్తుగా అతని కళ్ళు యింటివెనుకనున్న సిమెంట్‌తొట్టి మీద పడ్డాయి. దాన్ని చూడగానే తాను పొరబాటుపడలేదని తెలుసుకున్నాడు. ఎందుకంటే అది మామూలు తొట్టి కాదు. ఆ రోజుల్లో దానిని దేవుడు తొట్టి అనేవారు.

పాళెంలో పెద్దిరెడ్డిగారు చిన్న విష్ణు ఆలయాన్ని కట్టించారు. ఆయన పాళెంలోనూ, దానికి అంటిపెట్టుగుని వున్న యితర గ్రామాలలోనూ మకుటంలేని మహరాజు. ఆయన్ని గురించి అనేకరకాలుగా చెప్పుకుంటారు. ఆయనికి మాత్రం శివయ్యశాస్త్రిగారంటే ఎనలేని గౌరవం. విష్ణుదేవాలయంలో విగ్రహప్రతిష్ఠ ఆయన చేతులమీదుగా జరగాలని పెద్దిరెడ్డిగారి కోరిక. అయితే శివయ్యగారు ససేమీ వొప్పుగోలేదు. ఇద్దరూ మొండిపట్టువాళ్ళే. ఆవిధంగా గుడి కట్టించి చాలారోజులే అయినా విగ్రహప్రతిష్ఠ జరుగలేదు. ఊళ్ళో అంతటి పండితుండగా ఆపని ఇంకొకరిచేత వేయించడానికి పెద్దిరెడ్డిగారు అభ్యంతరం చెబుతున్నాడంటే అర్థముంది. కానీ శాస్త్రిగారి మొండితనం? నలుగురూ నాలుగువిధాలుగా అనుకున్నారు. అది పాండిత్యగర్వం అన్నారు. అహంకారమన్నారు. పిచ్చివాదస్తమన్నారు. శివయ్యశాస్త్రిగారు మాత్రం తొణకలేదు. ఆయనంత పట్టుదలగా ఎందుకు వున్నారో అర్థంకాక వెంకటేశ్వర్లుని అడిగాడు అప్పుడు. అదంతా పెద్దకథలే అని దాటవేశాడు వెంకటేశ్వర్లు. అప్పుడు తరచి తరచి అడగ్గా అసలు విషయం బయట పెట్టాడతను.

శివయ్యశాస్త్రిగారి తండ్రికూడా గొప్పపండితుడు. ఎప్పుడో శాస్త్రిగారు ఏవో మంత్రాలు చదువుతూ పొరబాటున ఒకదానికింకొటి చెప్పారుట. దాంతో ముసలాయనకి కోపం వచ్చి, బహిరంగంగా వేదమంత్రాలని ఉచ్చరించకూడదని శాస్త్రిగారిపై ఆంక్షవేశారుట. ఆకారణంగా శాస్త్రిగారు ఎప్పుడూ సభలలోగాని పుణ్యకార్యాలలోగాని భాగం వహించేవారు కారు. పిల్లలకి నేర్పడం సమయంలోనే ఆయనపైకి చదివేవారు. ఆయన వేదాలను మతసంబంధంగా కాకుండా వాఙ్మయంగా పరిశీలించేవారు. వాటిని విశ్లేషించి తార్కికంగా చర్చించేవారు. ఆయన రచనలు ప్రచురించబడ్డాయికూడా. దానివల్ల ఆయనకు మంచిపేరు వచ్చింది. అయితే ఎవరి ఆహ్వానాలు అంగీకరించేవారుకారు. ఏ సభలలోనూ, చర్చలలోనూ పాల్గొనేవారుకాదు. కావాలనుకుంటే ఆయన వేలకువేలు సంపాదించివుండేవారు "మా నాన్న అపరశ్రీరామచంద్రుడు. పితృవాక్యపరిపాలనార్థం తన జీవనోపాధిని త్యాగంచేసుకున్నారు."అన్నాడు వెంకటేశ్వర్లు. ఆయన్ను నలుగురూ నానావిధాలుగా అంటుంటే, చెప్పలేక, మ్రింగలేక మనస్సులోనే బాధపడుతూవుంటారని అప్పుడు గ్రహించాడు. గురువుగారు ఛాందసుడంటే అప్పుడు నమ్మలేకపోయాడు. నిజానికి వేదాధ్యయానికి అనర్హుడయిన తనకా విద్యనేర్పడంతో ఆయన కట్టుబాట్లని పట్టించుగోరని అర్థమయింది. ఆయన దగ్గర శిష్యరికంచేసిన మూడేళ్ళలోనూ ఆయన విశాల దృక్పథాన్ని అర్థం చేసుకున్నాడు. ఆయన్ని పీండి బాధిస్తున్న ఈ అదృశ్యబంధాన్ని తెంచే బాధ్యత తనది అనుకున్నాడు అప్పుడు.

"వైకుంఠ ఏకాదశి ఎప్పుడు?" అని వెంకటేశ్వర్లుని అడిగాడు.

"ఇంకో పదహేను రోజుల్లో వస్తుంది, ఏం?"

" ఆ రోజునే మీ నాన్నగారిచేత గుడిలో ప్రతిష్ఠ చేయిద్దాం. నువ్వు చేయవలసిందల్లా ఆయననెలాగైనా గుడికి రప్పించాలి" అంటూ తన పథకం చెప్పాడు.

"ఆయనని గుడికి తీసుకునిరావడం ఏమంతకష్టం కాదు. ఎందుకంటే ప్రతి ఏడాదీ వైకుంఠేకాదశినాడు, సూర్యోదయానికి ముందే తడిబట్టలతో గుడికి వెళ్ళి అక్కడ జపంచేసుకుంటూ కూర్చుంటారు. కాని మనకి పెద్దిరెడ్డిగారి సహకారముంటే బాగుంటుందేమో " అన్నాడు వెంకటేశ్వర్లు. తరువాత యిద్దరూ పెద్దిరెడ్డిగారికి తమప్లాను చెప్పారు. ఆయన గుడిలో విగ్రహప్రతిష్ఠకోసం ఏంచేయడానికయినా సిద్ధంగా వున్నాడు. కావలిసిన ఏర్పాట్లు రహస్యంగా చేస్తానని చెప్పాడు.

వైకుంఠ ఏకాదశి యింకో మూడురోజులుందనగా కోస్తా ప్రాంతాలలో తుఫాను వచ్చి, దాని తాకిడి పాళేనికి కూడా తగిలింది. కుంభవృష్టిగా వర్షం, పెనుగాలి. మరి ఆకారణంగానో యేమో శివయ్యశాస్త్రిగారికి జ్వరం తగిలి, మూసినకన్ను తెరవకుండా పడుకున్నారు. ఆయన వైకుంఠ ఏకాదశినాడు గుడికి ఎలా వెళ్ళగలుగుతారని అప్పడికి భయమేసింది. వెంకటేశ్వర్లు మాత్రం ప్రళయం వచ్చినా ఆవేళ గుడికి వెళ్ళడం ఆయన మానరనీ, ఆయన మనోబలమటువంటిదని హామీ యిచ్చాడు. ఇంక తెల్లవారితే ఏకాదశి అనగా, ఆ రాత్రి వానవెలిసింది, గాలిమాత్రం తగ్గలేదు. అప్పుడూ, వెంకటేశ్వర్లూ, యీతొట్టిలో అదే పాలసముద్రంగా భావించి, యోగనిద్రలోవున్న విష్ణువిగ్రహాన్ని అంతటిగాలిలో అతికష్టంమీద గుడికి తీసుకవెళ్ళారు.

వెంకటేశ్వర్లు చెప్పినట్లే వైకుంఠేకాదశినాడు సూర్యోదయానికిముందే శివయ్యశాస్త్రిగారు తడిబట్టలు కట్టుకుని దేవాలయానికి వెళ్ళారు. అక్కడ మసకచీకట్లో గర్భగుడిలోని విష్ణువిగ్రహం కనబడింది. ఆయన ఆశ్చర్యంలోనుండి తేరుకోకముందే పెద్దిరెడ్డిగారు, ఆయనవెనుకగా కాగడాలు పట్టుకుని అప్పడు వెంకటేశ్వర్లూ వచ్చారు. ఆ కాగడాల వెలుతురులో అక్కడక్కడనిలబడివున్న కొందరు పురోహితులు కనిపించారు. "ఏమిటిదంతా?" ఆయన ప్రశ్నలో కోపం లేదు.

"శాస్త్రిగారూ, ఇది చిన్నావాళ్ళయినా వీళ్ళిద్దరూ వేసినపథకం. ఈరోజు మంచిరోజు. కాదనక విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభించండి. ఎంతకాలం, ఆ స్వామి నిరీక్షిస్తూ వుండగలడు?" అని ప్రాధేయపడ్డాడు పెద్దిరెడ్డి.

"అసంభవము," కొంచెం తీవ్రంగానే అన్నాడాయన. "వెంకటేశ్వర్లూ?" గుడ్లురిమిచూశాడు. వెంకటేశ్వర్లు వణికిపోయాడు. ఇంతలో అప్పడు ముందుకి వచ్చి యిదంతా తను చేసినపని అని వొప్పుకున్నాడు. శివయ్యశాస్త్రిగారాశ్చర్యంగా "నువ్వా?" అన్నారు.

"అవును గురువుగారూ, ఎప్పుడో మీ తండ్రిగారు కోపావేశంలో ఏదో అన్నారని మీరు అదే పట్టుకుని మానసికంగా కుమిలిపోతుంటే చూస్తూ ఎలా ఊరుకోగలం?" అన్నాడు నిబ్బరంగా.

అప్పడి తెగింపు చూసి వెంకటేశ్వర్లు తెల్లబోయాడు. అతను చెప్పిందర్థంకాక ప్రశ్నార్థకంగా ముఖాలు పెట్టారు మిగతావాళ్ళు. "ఏమిట్రా, నీవంటున్నది?" అనడిగేరు పెద్దిరెడ్డిగారు. అప్పుడు సమాధానం చెప్పకుండా గురువుగారకేసి చూస్తూ వినమ్రుడై నుంచున్నాడు.

"వాడినేమడుగుతారు? అంతా నేనుచెబుతాను." అంటూ శాస్త్రిగారు అసలు సంగతి చెప్పారు. "ఇప్పుడు చెప్పండి. మా తండ్రిగారి ఆజ్ఞని వుల్లంగించి యీ గుడిలో అందరి సమక్షంలో మంత్రాలు ఎలా చదువుతాను? విగ్రహప్రతిష్ఠనెలా

